# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల


బుధవారం 4, అక్టోబర్ 2023 | 16 పేజీలు




# కేసీఆర్ అంటే కాళేశ్వరం
# కాంగ్రెస్ అంటే శనేశ్వరం

- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లే
- గృహలక్ష్మిలో లంచాలను సహించేది లేదు
- ధర్మపురి ధర్మరాజు కొప్పుల ఈశ్వర్
- కేటిఆర్, హరీష్‌రావు కేసీఆర్‌ను విడిచినా నేను విడవను అన్నారు
- అందుకే కొప్పులకు నేను పెద్ద అభిమానిని
- ఉమ్మడి కరీంనగర్ పర్యటనలో మంత్రి కేటీఆర్

2 లో..



**ప్రభాతవార్త జగిత్యాల బ్యూరో/ సిరిసిల్ల బ్యూరో/ ధర్మపురి:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మంగళవారం పర్యటించారు. మూడు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. జగిత్యాలలో 3,722 మంది నిరుపేద కుటుంబాలను డబల్‌బెడ్‌రూం ఇళ్ళలోకి గృహప్రవేశం చేయించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై కేటిఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. ధర్మపురి ధర్మరాజు అంటూ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా పలు సభల్లో దుమ్మెత్తిపోశారు. కేసీఆర్ అంటే కాళేశ్వరమని కాంగ్రెస్ అంటే శనేశ్వరం అని ఎద్దేవా చేశారు.

## నగరంలోని సిసి, బిటి రోడ్లన్ని
# తళతళలాడాలన్నదే నా ధ్యేయం

ఎన్నికల వేళ మాత్రమే కనిపించే పార్టీల పట్ల తస్మాత్ జాగ్రత్త

మంత్రి గంగుల కమలాకర్




**కరీంనగర్ ప్రభాతవార్త:** నగరంలోని రోడ్లన్ని సిసి, బీటీలతో తళతళలాడన్నదే తన ధ్యేయమని, నగరంలో గుంతలు లేని రోడ్లుపై ప్రయాణ సాఫీగా సాగాలన్నదే తన అభిమతమని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని 3వ డివిజన్ కిసాన్ నగర్‌లో మంత్రి మంగళవారం పర్యటించారు. సీఎం హామీ నిధులు 133 కోట్లలో భాగంగా డివిజన్‌లో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు.

2 లో..

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్
# 3.0 ప్రారంభం



16లో...





# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి

**దేశంలో 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్న రాష్ట్రం తెలంగాణ**

**రూ.38.4 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ భవనం ప్రారంభం**

**రూ.280 కోట్లతో 3722 మంది లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీ**

**మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**బిజెపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు**

**రాష్ట్ర మున్సిపల్ ఐటి శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశంలో రైతులు పంటలను పండించుకునేందుకు 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మున్సిపల్,ఐటీ శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.మంగళవారం జగిత్యాలలోని నూతనంగా రూ.38.4 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని,పరిధిలోని మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామంలో రూ.280 కోట్లతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో మొదటి దశలో పట్టణంలోని 3722 మంది నిరుపేద లబ్దిదారుల గృహ ప్రవేశ కార్యక్రమం,వ్యవసాయ మార్కెట్ సమీపంలో రూ.4.50 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌లను హోమ్ మినిస్టర్ మహమ్మద్ అలీ,రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి మంత్రి కెటిఆర్ ప్రారంభించారు.అనంతరం మంత్రి మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరెంటు కష్టాలు ఎక్కువగా ఉండేవని,రైతులు పంటలను పండించడానికి ఇబ్బంది పడుతుండేవారని,తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలతో పాటు నీటి కష్టాలు కూడా తొలగించుటకు వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి రివర్స్ పంపింగ్ ద్వారా జలకళలను సృష్టించి నిండు కుండలా జలాశయాలు మారుటకు కృషి చేసిన ఏకైక నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని మంత్రి తెలిపారు.రాష్ట్రంలోని ప్రజల త్రాగునీటి సమస్యలను తొలగించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.జిల్లా ఏర్పాటు తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఇతర జిల్లాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో అధికారులు అందరూ ఒకే దగ్గర ఉండే విధంగా సమీకృత అధికారుల భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా పోలీస్ అధికారులందరిని ఒకే దగ్గర ఉండే విధంగా సమీకృత పోలీస్ అధికారుల భవనాన్ని ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు.రైతుపడే సమస్యలు ఒక రైతు బిడ్డగా మన రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలుసని,రైతు బాధపడకుండా ఉండటానికి మన ముఖ్యమంత్రి ఎప్పుడు కృషి చేస్తారని ఈ సందర్బంగా మంత్రి తెలిపారు.రైతుకు కష్టం వస్తే రైతుభీమా,రైతు పంటలకు రైతుబంధు పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని మంత్రి ఈ సందర్బంగా పేర్కొన్నారు.4 లక్షల 25 వేల మంది బిడి కార్మికులకు నెలకు 2 వేల రూపాయల పెన్షన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అని అన్నారు.అదే విధంగా పేదింటి ఆడబిడ్డలు పెళ్లి చేయుటకు వారికి ఒక మేనమామ లాగా కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాల ద్వారా ఆదుకుంటున్నారని మంత్రి తెలిపారు.కంటి వెలుగు పథకం ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించి,కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ అన్ని వర్గాలతో పాటు ముస్లిం వర్గాలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని అన్నారు.షాదీముబారక్,రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో నిరుపేద ముస్లిం కుటుంబాలకు అందిస్తున్నారని తెలిపారు.మైనార్టీ పిల్లలకు విద్యాభ్యాసానికి రెసిడెన్షియల్ పాఠశాలకు,కళాశాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్,విద్యాసాగర్‌రావు,సుంకె రవిశంకర్,ప్రభుత్వ విప్ బాల్క సుమన్,పార్లమెంట్ సభ్యులు వెంకటేష్‌నేత,ఎమ్మెల్సీ భానుప్రసాద్,రమణ,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష,ఎస్పీ భాస్కర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజేశంగౌడ్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,ప్రజాప్రతినిధులు,మున్సిపల్ చైర్మన్లు,జిల్లా వివిధ శాఖల అధికారి,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తా

**రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను మంగళవారం మంత్రి కెటిఆర్ ప్రారంభించగా, అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక సభలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రసంగించారు.ఈ సందర్బంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ 100 కోట్లు నిధులు మంజూరు చేశారని,వాటితో పుణ్యక్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.రోడ్లు వెడల్పు చేసుకోవడంతో పాటు,సెంటర్ లైటింగ్ నిర్మాణం,చింతామణి చెరువును సుందరీ కరణంగా నిర్మించుకోవడం జరిగిందని అన్నారు.విద్యాభివృద్ధి కోసం ప్రతి మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వైద్యం,కోసం ధర్మపురిలో 50 పడకల మాత శిశు సంక్షేమ కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు.గత కాంగ్రెస్ పాలనలో కిడ్నీలు చెడిపోయిన రోగులు, డయాలసిస్ కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ధర్మపురిలోనే డయాలసిస్ చేయించుకునే అవకాశం ఉందని అన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని, ధర్మపురిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

# కేసీఆర్ అంటే కాళేశ్వరం - కాంగ్రెస్ అంటే శనేశ్వరం



**మొదటి పేజి తురువాయి..**

**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని,కెసిఆర్ అంటే కాళేశ్వరం అని,కాంగ్రెస్ అంటే శనేశ్వరమని ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మించిన మాతాశిశు సంక్షేమ కేంద్రాన్ని ఉపముఖ్యమంత్రి మహమ్మద్ అలీ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కెటిఆర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా నివేదిక బహిరంగ సభలో ప్రసంగించారు.ప్రసంగానికి ముందు వెల్గటూర్ మండలంలో నిర్మించనున్న వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం అదే వేదికపైన శంకుస్థాపన చేశారు. గతంలో ధర్మపురి నియోజకవర్గానికి 40 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు,అందేదని,తెలంగాణ ఏర్పడ్డాక లిఫ్ట్‌లను నిర్మించుకోవడంతో ధర్మపురి నియోజకవర్గంలో ప్రస్తుతం 1.26 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ చాలా కృషి చేశారని,కొప్పుల ఈశ్వర్ నిజాయితీ పరుడు,సౌమ్యుడని అన్నారు.ధర్మపురిలో ధర్మం ఉంటుందని,అలాగే ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ధర్మపురి ధర్మరాజు కొప్పుల ఈశ్వర్ అని,రానున్న ఎన్నికల్లో మరోసారి కొప్పుల ఈశ్వర్‌కు ఓటువేసి గెలిపిస్తేనే ధర్మపురిలో ధర్మం ఉన్నట్లు భావిస్తానని పేర్కొన్నారు. ఒక పేద కుటుంబంలో జన్మించి,కార్మికుడిగా తన ప్రస్తావనం ప్రారంభించి అంచలంచెలుగా కృషి చేసి మంత్రి స్థాయికి వచ్చారని,అది తన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.ధర్మపురి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరో 25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యల్ని పట్టించుకునే వారే లేరని విమర్శించారు.రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని రైతులకు రూ.73 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని,రైతులు మరణిస్తే వారి కుటుంబాలు ఇబ్బంది పడకుండా రైతుభీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నిరంతరం విద్యుత్ అందిస్తుంటే కాంగ్రెస్ నాయకులు కరెంటు ఎక్కడ ఉందని విమర్శలు చేయడం వారి మూర్ఖత్వమని,విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ వారికి ఏదైనా అనుమానం ఉంటే,రాష్ట్రంలో ఏదైనా గ్రామానికి వెళ్లి విద్యుత్ తీగలు పట్టుకొని పరీక్షించాలని ఎద్దేవా చేశారు.60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు ఏం చేశారు రాష్ట్ర ప్రజలకు తెలుసని,మళ్లీ ఇప్పుడు ఒక చాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని గతంలో ఎం చేయనివారు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని,రూ.70 ఉన్న పెట్రోల్ ధర రూ.110 కి చేరుకుందని,అది మోడీ పుణ్యమేనని విమర్శించారు.కాంగ్రెస్ బిజెపిలకు ఓటు వేస్తే పొరపాటు చేసినట్టేనని అన్నారు.రానున్న ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. పెద్దపెల్లి ఎంపి వెంకటేష్‌నేత,చెన్నూరు ఎమ్మెల్యే,విప్ బాల్క సుమన్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష,ఎస్పీ ఎగ్గడి భాస్కర్,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ధర్మపురి నియోజకవర్గానికి చెందిన బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాం

**- గుడిసె లేని నియోజకవర్గంగా సిరిసిల్లను తీర్చిదిద్దుతా**

**- సిరిసిల్ల, వేములవాడకు ప్యాకేజీ 9 కల్పతరువు**

**- మల్కపేట జలాశయంను సిఎంతో ప్రారంభించేందుకు సన్నాహాలు**

**- జిల్లా కలెక్టర్ సమర్థులు.. చెప్పగానే పని చేసేస్తున్నారు**

**- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు**

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 03, ప్రభాతవార్త: ఎవరైనా రూపాయి లంచం ఇచ్చారా ... ఇస్తే చెయ్యి లేవట్టుర్రి..లంచమిచ్చారని చెబితే తీసుకున్న ఆ అధికారిని పక్కా సెస్పెండ్ చేస్తానని...పారదర్శకంగా మంచి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల ఆవరణలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు ఆర్థిక చేయూత, డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులక పట్టాల పంపిణీ, గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలను, స్పోర్ట్స్ కిట్‌లను రాష్ట్ర హోంమత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి కెటిఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను పేదవారికి అందజేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి లబ్దిదారులను ఎవరైనా లంచం ఇచ్చారా అని వేదిక నుంచి మంత్రి ప్రశ్నించారు. ఎవ్వరికి రూపాయి ఇవ్వలేదని లబ్దిదారులు చెప్పారు. తమ ప్రభుత్వ పారదర్శక పాలనకు ఇదే నిదర్శనమని చెప్పారు. రైతుబంధు రైతుల ఖాతాల్లో, రైతుబీమా చెక్కులు, డబుల్ బెడ్ రూం ఇండ్లలో, గృహలక్ష్మి పథకంలో తమ పాత్ర లేదని నాయకులు, కార్యకర్తలు అంటున్నారని తెలిపారు. సాగు,తాగు, విద్యుత్, విద్యా, వైద్య రంగాలలో వచ్చిన సానుకూల మార్పులు అర్థం చేసుకోవాలన్నారు. కష్ట, సుఖాల్లో ప్రభుత్వ సహకారంను గుర్తు తెచ్చుకోవాలని తెలిపారు. మభ్యపెట్టే మాటలను నమ్మవద్దని ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలువాలని మంత్రి కోరారు. తెలంగాణలోని మొట్టమొదటి గుడిసె లేని నియోజకవర్గంగా సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గుడిసెలు, ఇండ్లు లేని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని ఆదేశించిన వెంటనే క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి ఫోటోలతో సహ 1747 మందిని



గుర్తించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సమర్థుడని మంచిగా పని చేస్తున్నారని కొనియాడారు. సిరిసిల్ల పట్టణంలో 2800 మందిని డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించేందుకు అర్హులుగా తేల్చగా వీరిలో 1260 మందికి మండేపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇప్పటికే కేటాయించామన్నారు. 577 మంది లబ్దిదారులకు పెద్దూరు, రగుడులలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించి ఈ కార్యక్రమంలో పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రాష్ట్ర పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా రైతు బంధు చైర్మన్ గడ్డం నర్సయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి, ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి పాల్గొన్నారు.

**- హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

సిరిసిల్ల పర్యటనకు వచ్చిన మంత్రులు కెటిఆర్, మహమూద్ అలీలకు హెలిప్యాడ్ వద్ద జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా, రామతీర్థపు మాదవి, గ్రంథాలయ చైర్మన్ శంకరయ్య, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతుబంధు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

# నగరంలోని సిసి, బిటి రోడ్లన్ని తళతళలాడాలన్నదే నా ధ్యేయం

**మొదటి పేజి తురువాయి..**

అనంతరం స్థానికక నాకా చౌరస్తాలో బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమైక్య పాలనలో అప్పటి పాలకులు కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తీసుకురాకపోవడంతో, ఇక్కడ అభివృద్ధి కుంటుపడిందనీ, దీంతో నగరంలోని రోడ్లన్ని గుంతలమయమై, డ్రైనేజీలు దుర్గంధాన్ని వెదజల్లేవన్నారు. కానీ తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో వందలాది కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి కరీంనగర్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే నగరంలో 240 కిలోమీటర్ల సిసి, బిటీ రోడ్లను నిర్మించామని, మరో 147 కోట్ల సిఎం హామీ నిధులతో, నగరంలోని ఏ డివిజన్‌లో చూసిన అభివృద్ధి పనులు జరుగుతూ కనిపిస్తున్నాయని, మరో నెల రోజుల్లో ఈ పనులన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల వేళలో తప్ప ఇతర సమయంలో కనిపించరని, వారిది అధికార యావేతప్ప, ప్రజసేవపై శ్రద్ధ లేదన్నారు. అలాంటి నాయకులను నమ్మి అధికారం కట్టబెడితే వారు మన సంపదను దోచుకుని, తెలంగాణను మళ్ళీ గుడ్డిదీపం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరి వల్ల కరీంనగర్ అభివృద్ధి చెందింది, ఇంకా అభివృద్ధి చెందుతుందో ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# డైలీ ఇందుర్తి టు హుస్నాబాద్ అక్రమ ఇసుక రవాణా

### -అనుమతులు లేకుండా యథేచ్ఛగా కొనసాగుతున్న వ్యాపారం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఎక్కువ సంఖ్యలో డైలీ ఇందుర్తి టు హుస్నాబాద్‌కు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. ఇందుర్తి నుండి సుందరగిరి మీ దుగా హుస్నాబాద్‌కు ఇసుక లోడుతో వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో నిక్షిప్తమవుతున్న సంగతి తెలిసిందే. అయినప్పటికి అడ్డుకునే సాహసం ఎవరు చేయడం లేదు. ఇలా అనుమతు లు లేకుండా రోడ్లపై వెళ్తున్న క్రమంలో అతి వేగంగా వెళ్ళడం వల్ల వచ్చే ప్రమాదాలకు బాధ్యలు ఎవరు అవుతారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న విషయాన్ని సంబంధిత తహశీల్దార్, ఎస్సైలను ప్రభాతవార్త వివరణ కోరగా తాము ఇసుక కోసం ఎవరికి కూడా అనుమతులు ఇవ్వడం లేదని, అక్రమంగా వ్యాపారం చేస్తున్న ట్రాక్టర్ల విషయం తమ దృష్టికి రావడం లేదని అంటున్నారు. మరి అనుమతులు లేవు సరే, యథేచ్ఛగా ఎలా ఇసుక రవాణా చేయగలుగుతున్నారు ? ఇంతకీ ఇసుక నడవడం వెనక అండగా ఉన్నది ఎవరు ? కీలక పాత్ర దారి, సూత్రదారి ఎవరు ? అని మండల ప్రజలు గొణుక్కుంటున్నారు. ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఆన్‌లైన్‌లో చలాను కట్టి అవసరమైన నిర్మాణాలు చేసుకుంటున్న ఇంటి



యజమానులకు కాకుండా హుస్నాబాద్‌కు యథేచ్ఛగా బ్లాక్‌లో తరలింపుపై పలువురు ప్రశ్నిస్తున్నారు. డైలీ అక్రమంగా ఇసుకను తీసుకువెళ్ళే క్రమంలో కనీస రోడ్డు సేఫ్టీ రూల్స్ పాటించడం లేదని మండల ప్రజల వాదన.

# భూ వివాదంలో ఘర్షణ

### - పోలీస్ స్టేషన్‌లో ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు

**మల్యాల, ప్రభాత వార్త:**

భూ వివాదంను మనసులో పెట్టుకుని ఘర్షణతో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేశారు. పూర్తి వివరాల ప్రకారం.... ఓదెల మండలంలోని శానగోండ గ్రామానికి చెందిన రంగు రాజయ్యకు అదే గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సంపత్ రావుకు భూమి వివాదంలో గొడవలు ఏర్పడ్డాయి. ఈ విషయంలో పంచాయతీలు జరుగగా రంగు రాజయ్య కుమారుడు రంగు శ్రావణ్ ఎరుకల కులస్థుడు పోత్కపల్లి గ్రామస్థుడైన రేవల్లి కుమారస్వామి మంచి స్నేహితులు రేవల్లి కుమార స్వామి పలుమార్లు వెళ్ళాడు. అది జీర్ణించుకోలేని ఎర్రబెల్లి సంపత్ రావు అదునుగా చూసి రేవల్లి కుమారస్వామి పొలం దగ్గరికి వెళ్ళి వస్తుండగా



ఎర్రవెల్లి ప్రణయ్, భాస్కర్, ఎర్రబెల్లి ఉదయభాస్కర్, ఎర్రవెల్లి రమాదేవి, ఎర్రవెల్లి సంపత్ రావు లు తమ ఇంటి దగ్గర అడ్డగించి కర్రలు, ఇటుకలతో కొట్టి చెట్టుకు కట్టేసి కులం పేరుతో తిట్టగా రేవెల్లి కుమారస్వామి తండ్రి రేవెల్లి రాజయ్య పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ ఎన్. శ్రీధర్ వెల్లడించారు.

# జమ్మికుంటలో వరుస దొంగతనాలు..

### -మొబైల్ షాప్ కిరాణం షాపులో చోరీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర మొబైల్ షాపు షెటర్ తాళాలు పగలగొట్టి అందులోని 1000 రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్ళినట్లు షాపు యజమాని వెంకటేష్ తెలిపారు. షాపులో కేవలం 1000 రూపాయలు మాత్రమే చోరికి గురయ్యాయని మిగతా ఏ వస్తువులు చోరికి గురి కాలేదని షాపు యజమాని జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కిరాణం షాపు లో సైతం దొంగతనం జరిగినట్లు తెలిపారు. కాగా ఐదు రోజుల క్రితం జమ్మికుంట లోని యూనియన్ బ్యాంక్ ఏటిఏం ను ధ్వంసం చేసి ఓ దుండగుడు చోరికి విఫలయత్నం చేసిన విషయం విధితమే. ఈ రెండు ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 104 కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

104 ఎఫ్‌డిమెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద 104 ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 104 హెచ్‌డిహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా ట్రెజరీ ద్వారా అందజేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని పలు డిమాండ్‌లు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో రిలే నిరాహార దీక్షకు దిగుతామని గతంలోని వైద్య శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీక్షలో కూర్చున్న వారిలో మహేంద్ర, రాజేశ్వర్, మల్లేష్, దేవాజి, లతా, తిరుపతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ నైనందుకే నాపై ఆరోపణలు

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని గంగాపూర్ గ్రామంలో దళిత సర్పంచ్‌గా ఉన్నందుకే నాపై గ్రామానికి చెందిన పలువురు ఆరోపణలు చేస్తున్నారని గోమాసే విలాస్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు చేస్తూ గ్రామ పంచాయతీకి తాళం వేయడం సరికాదన్నారు. నేను నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి గాని తాళం వేయడం ఏంటని దళితున్ని అవమానపరిచేలా గ్రామానికి చెందిన కొందరు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి ఎసిబి దాడులు..పట్టుబడ్డ ఆర్ఐ

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కాగా ఆర్ఐ తిరుపతి, అసిస్టెంట్ ప్రవీణ్ మేడిపల్లి గ్రామానికి చెందిన రైతు శంకర్ నుండి రూ.15వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి ఆధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు డిఎస్‌పి రమణమూర్తి తెలిపారు. రైతు తన భార్య పేరు పై ఉన్న వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేయాలని కోరగా...వారు రూ.20వేలు డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపారు.

# బస్సు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురిలో మంగళవారం మంత్రి కెటిఆర్ కార్యక్రమం నిర్వహించగా,కార్యక్రమం కోసం కార్యకర్తలు వచ్చిన ప్రైవేట్ బస్సు ఒక వ్యక్తిని ఢీకొట్టడంతో సదరు యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుండి భరోసా కార్యకర్తలు ధర్మపురికి చేరుకోగా పోలీస్ అమరవీరుల శాంతి స్థూపం సమీపంలో మాదాసు శ్రీనివాస్ అనే యువకుడు నడుచుకుంటూ వెళ్తుండగా,బారాసా కార్యకర్తలు ప్రయాణిస్తున్న బస్సు డ్రైవర్ శ్రీనివాస్‌ను ఢీకొట్టగా అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఎడమ కాలు పాదం పైనుండి బస్సు టైర్ వెళ్లడంతో పాదం నుజ్జు నుజ్జు అయింది.చికిత్స కోసం కుటుంబ సభ్యులు వెంటనే శ్రీనివాస్‌ను ఆసుపత్రికి తరలించారు.కాగా శ్రీనివాస్ చిన్నతనం నుండి మానసిక వైకల్యంతో ఇబ్బంది పడుతున్నాడు.

# గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి పంపిణి

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రోజున గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి ఎంపీడీఓ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పంపిణి చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ యువ కొరకు క్రీడా సామాగ్రి పంపిణి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి అందించడం జరిగిందని అన్నారు.

# నేరాలు-దారుణాలు

# తెలుగు సాహితీ వేత్త ప్రొఫెసర్ గజానన్ థామన్ మృతి

**మంథని - ప్రభాతవార్త**



బహుబాషాకోవిడుడు తెలుగు సాహితీవేత్త కవి రచయిత ప్రొఫెసర్ గజానన్ థామన్(86) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రొఫెసర్ గజానన్ థామన్ మహారాష్ట్రలోని నాందేడ్‌లోని పీపుల్స్ కళాశాలలో ఆంగ్ల ప్రొఫెసర్‌గా ప్రిన్స్‌పాల్‌గా సేవలు అందించాడు. గజానన్ థామన్ తెలుగుతో పాటు సంస్కృతం, మరాఠి, బెంగాలి, ఉర్దూ, పంజాబీ, ఇంగ్లీష్ భాషల్లో నిష్ణాతుడు ఆయన రచించిన మానస సరోవరం, సాకేత రామాయణం, తెలుగు సాహితీ ప్రపంచంలో అనేక ప్రశంశలు అందుకున్నాయి. గజానన్‌థామన్‌కు దివంగత ప్రధాని పివి నరసింహారావు, దివంగత స్పీకర్ శ్రీపాదరావులతో సన్నిహిత సంబంధం ఉండేది. కాగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆయన కు చిన్ననాటి మిత్రుడు. గజానన్‌థామన్ కు బార్య ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

### జడ్పీచైర్మన్ సంతాపం

ప్రొఫెసర్ గజానన్ థామన్ మృతి పట్ల జడ్పీ చైర్మన్ పుట్ట మధు సంతాపం వ్యక్తం చేశారు.గజానన్ థామన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు ఆర్పించారు. ఆయన ఆత్మశాంతించాలని కోరారు.

# బండపల్లి యువకుడు కేరళలో అదృశ్యం

### - పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం మనోహర్ రెడ్డి (45) అనే యువకుడు కేరళ రాష్ట్రంలో అదృశ్యమైనట్లు మనోహర్ రెడ్డి భార్య మమత తెలిపారు. మనోహర్ రెడ్డి బతుకు దెరువు కోసం నాలుగు సంవత్సరాల క్రితం సౌదీ అరేబియా వెళ్లాడని, అక్కడ టూరిస్ట్ వీసాపై పనులు చేస్తూ ఉపాధి పొందాడని, అక్కడ సక్రమంగా పనులు లేకపోవడంతో కేరళ వరకు ఫ్లైట్‌లో వచ్చాడని, అక్కడి నుంచి ఫోన్‌లో భార్య మమతతో మాట్లాడుతూ తన వద్ద డబ్బులు లేవని, ఇంటికి వచ్చేందుకు డబ్బులు పంపాలని ఫోన్ చేసినట్లు భార్య మమత తెలిపింది. బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి ఫోన్ నుంచి కాల్ వచ్చినట్లు తెలిపింది. సెప్టెంబర్ 11వ తేదీన అదృశ్యం కాగా, నేటికీ ఆచూకీ లభించకపోవడంతో మమత చందుర్తి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. తన భర ఆచూకీ లభిస్తే 6305053889, 6309191081కు సమాచారం ఇవ్వాలని కోరారు.




# వ్యవసాయ బావిలో కుళ్లిన శవం లభ్యం

**చొప్పదండిప్రభాతవార్త:**

మండల పరిదిలోని రెవెల్లి గ్రామంలోని వ్యవసాయ బావిలో కుళ్లి తలలేని శవం లభ్యమైనట్లు పోలీసులు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు ఎస్సై ఉపేంద్రచారి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అతని జెబులో దొరికిన సెల్‌ఫోన్ ఆదారంగా మృతుడు ముతికల గణేష్ గా గుర్తించి మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందినవాడని గుర్తించారు. రెవెల్లి గ్రామంలోని రజిత తన తల్లిగారింటికి రాగా, తన భర్త అదృష్యమైనట్లు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. మృతదేహన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పోస్టుమార్టం చేయించారు. మృతుని తల లభ్యం కాకపోవడంతో తల బావిలో ఊడిపోయిందా, ఇతరాత్ర కారణాలు ఉన్నాయా అనే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలానికి కరీంనగర్ రూరల్ ఎసిపి టి .కరుణకార్‌రావు, కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్ లు చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లిలో ప్రాథమిక సహకార సంఘ కార్యాలయం, నూతన గోదాం పైడిమడుగులో ప్రాథమిక సహకార సంఘ నూతన గోదాం, మహిళ సంఘ భవనం, మోహన్‌రావుపేటలో ప్రాథమిక అరోగ్య కేంద్రం, తిమ్మయ్యపల్లెలో గ్రామపంచాయతిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళ వారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గన్ని అభివృద్ధి చేశాను కాబట్టి నాలుగు సార్లు నన్ను గెలిపించారు. అదే నమ్మకంతో నాతనయుడుని కోరుట్ల బీఅర్ఎస్ అభ్యర్థిగా ముందు ఉంచుతున్నాను ఓటు వేసి అశీర్వదించగల రన్నారు. ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజ సేవా చేస్తానని దృడసంకల్పతో ముందుకు సంజయ్ వచ్చాడని అన్నారు. ఈనెల 6న 100 పడకల ఆస్పత్రిని మంత్రి హరీష్‌రావు చేత ప్రారంభిచనున్నం కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నేను కూడా మీ మధ్యలో ఉంటు సేవ చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు బండి భూమయ్యగౌడ్, సింగిరెడ్డి నర్సా రెడ్డి, గడ్డం ఆదిరెడ్డి, అయిలేని జగన్‌మోహన్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, సిఈఓలు ,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తాం

**-ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని కొత్తపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో మొదటి విడత గృహలక్ష్మీ లబ్దిదారులకు మంజూరు పత్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పంపిణి చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం క్రీడా ప్రాంగణాలకు సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కొత్త బిచ్చగాళ్లలా ఊరూరా తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రక టించిన ఆరు పథ కాలు పచ్చి బూట కం అన్నారు. 60 ఏళ్లలో పేదలకు ఏమి చేయని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. గృహలక్ష్మీ పథకంలో ఇండ్లులేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గృహలక్ష్మీ పథకం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్ రెడ్డి, మండల అద్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, జడ్పి సీఈఓ పవన్‌కమార్, ఎంపీడీఓరవిందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

చందుర్తి, ప్రభాతవార్త.



గొర్రెల పెంపకం, పశుసంపదపై చందుర్తి మండల కేంద్రంలో పశు వైద్య కళాశాల విద్యార్థులకు పశు వైద్యాధికారి నితిన్ కుమార్ మంగళవారం అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం అనుబంధంగా ఉన్న జిల్లెల బాబు జగ్జీవన్ రావ్ వ్యవసాయ కళాశాలలో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులకు పశు పోషణలో మెలకువలను గుర్తించి అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుబంధ రంగమైనటువంటి పాడి పరిశ్రమలో గేదెల పెంపకం, గొర్రెల పెంపకం ద్వారా రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, కళాశాల విద్యార్థులు నవ్యశ్రీ, పద్మ, నేహ, అక్నేశ డైరీ సిబ్బంది ఉన్నారు.

## విదేశాల్లో ఉపాధి కోసం దరఖాస్తు చేసుకోండి

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ రిక్రూట్‌మెంటన ఏజెన్సీ ద్వారా అర్హత, నైపుణ్యం కలిగిన, సెమి స్కిల్డ్ కార్మికులకు విదేశాలలో ప్లేస్‌మెంట్ సులభతరం చేసేందుకకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఉపాది కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, యు.కె వంటి వివిధ దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీల భాగస్వామ్యంతో ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో యు.ఎ.ఈ., ఆస్ట్రేలియా, మాల్టా, మారిషస్, జపాన్, జర్మనీలలో ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కరీంనగర్, రామగుండం, మంచిర్యాల జిల్లాలో ఎన్రోల్‌మెంటన డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు, ఉజ్వల పార్క్ ఎదురుగా గల ఐ.టి టవర్స్‌లో టాస్క్ రీజనల్ సెంటర్, 5న రామగుండం మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో నమోదు డ్రైవ్లఉ నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు అప్డేట్ చేసిన రెస్యూమ్, సంబంధిత డాక్యుంమెంట్లతో డ్రైవ్‌కు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు టామ్‌కామ్ సంస్థ8247838738, 7893566493, 9849639539లో సంప్రదించవ్చని తెలిపారు.

## చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శిగా గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాల వారీగా కార్యవర్గం పటిష్ట పరచాలనే ఉద్దేశ్యంతో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ద్యావనపల్లి గంగాధర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సిరిసిల్లా సురేష్ సహకారంతో రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర్ ప్రస్తుతం చేనేత పారిశ్రామిక సహకార సంఘం సలహా కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. కార్యదర్శిగా ఎన్నికైన గంగాధర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసం భూమానందం, కార్యదర్శి ప్రసాద్, సుధాకర్‌లు అభినందించారు.

## రాబోవు ప్రాజెక్ట్‌ల గురించి సిఅండ్ఎండి అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్‌తో సమీక్ష సమావేశం

మందమర్రి, ప్రభాతవార్త

సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్ సింగరేణిలో కొత్తగా రాబోవు ప్రాజెక్టల గురించి అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోవు ప్రాజెక్ట్‌లు అన్ని నిర్ధేశించిన సమయంలో పూర్తి చేయాడానికి హైదరాబాద్ ఆఫీస్ నుంచి కార్పొరేషన్ ఆఫీస్‌ల నుండి పూర్తి సహకారం అందచేస్తామని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత పనుల గురించి అన్ని ఏరియాలో జనరలన మేనేజర్లకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అవేతానే రాబోవు కాలంలో నిర్ధేశించిన లక్ష్యాలు సాధించడానికి వీలైతుందని సిఅండ్ఎండి అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోమర్, ఎసనఓటు జియం రాజేశ్వర్ రెడ్డి, నాగరాజు, ఏజిఎం ఈఅండ్ఎం. రాజన్న, డిజిఎం ఐఈడి, శ్రీనివాసులు డిజిఎం సివిలన, సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, కేకే ఓసిపిఓ రమేష్, ఆర్కే-ఓసిపి గోవిందరావు, ఎస్టేట్స్ ఆఫీసర్ కుమారస్వామి, సూర్యనారాయణ , రాజు, కేకే ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ పాల్గొన్నారు.

## వూషూ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు...

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

సోమవరం రోజున నస్పూర్‌లోని సీతారామ కళ్యాణ మండపంలో మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 67వ(ఎస్‌జిఎఫ్) జోనల్ స్థాయి(అండర్ 17) బాల, బాలికలు వూషూ ఎంపిక పోటీలలో నాలుగు జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. మంచిర్యాల జిల్లా, నిర్మల్ జిల్లా, కొమరం భీం జిల్లా, ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని మంచిర్యాల జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి పరిమిల తెలిపారు.

# కోరుట్ల వార్త



## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని గత 9రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కడకుంట్ల నాగరాజు, యెల్ల పోషన్నలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. సమయ పాలన లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లచే పనులు చేయిస్తున్నారన్నారు. పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని ఆశావర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల నాయకురాలు పద్మ, లక్ష్మీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల మైదానంలో శ్రీదుర్గా దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల కరపత్రాలను ఆర్డీఓ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా దుర్గా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డు అందుకున్న సురేందర్

కోరుట్ల, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు కటుకం సురేందర్‌కు శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ వారు తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్‌లో సినీనటుడు వైభవ్ సూర్య చేతుల మీదుగా మహాత్మగాంధీ ఎక్సలెన్స్ సర్వీస అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్న సురేందర్‌ను అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ కుటకం రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఉప గవర్నర్ కైలాసా నాగేశ్వర్‌రావు, జోన్ ఛైర్మెన్ కటుకం రాజశేఖర్, క్లబ్ అధ్యక్షుడు పాటిల్ ధరందీప్‌లు అభినందించారు.

# జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతో రైతుల సమస్య పరిష్కారం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కొంత మంది రైతు పొలాల్లో గత జులై నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా మానేరు వాగు ఉధృతంగా ప్రవహించి, పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంత రైతులు పంట పొలాలు సాగు చేసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుండ టంతో ప్రజా ఆశీర్వాద యాత్రలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను రామగిరి మండల నాగేపల్లి గ్రామం వద్ద బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్‌రావుతో రైతులు జడ్పీ చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్‌కు సమస్యను వివరించగా, అప్పటికప్పుడే మైనింగ్ ఎడిని ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యను వివరించారు. ఇసుక మేటలు తొలగించేందుకు అనుమతులు ఇవ్వాలని ఎడిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించడంతో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఓడేడు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాది ఓటు సంబంధం కాదు...పేగు సంబంధం

**-ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో పుట్ట మధూకర్**

రామగిరి-ప్రభాతవార్త



అనేక ఏండ్లుగా దేశంలో,రాష్ట్రంలో పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయం పాటించడం లేదని జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు.ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో బాగంగా మంగళవారం రామగిరి మండలంలోని రామయ్యపల్లె, రాజాపూర్, లద్నాపూర్, ఆదివారంపేట, నాగేపల్లి, రత్నాపూర్, పన్నూర్ సెంటర్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. నాగేపల్లి సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, బీఆర్ఎస్ యూత్ మండల అద్యక్షుడు కొండవేన సధాకర్ ఆద్వర్యంలో పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు డీజె సౌండ్స్ తో, బాణసంచా కాలుస్తూ మహిళలు కోలాట నృత్యాలతో మంగళహారతు లతో పుట్ట మధుకు ఘనస్వాగతం పలికారు. నాగేపల్లి ప్రదాన చౌరస్తా లో ప్రజలనుద్దేశించి పుట్ట మధు మాట్లాడుతూ 65 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ ఒకే కుటుంబానికి ఒకే సామాజిక వర్గానికి టికేట్ ఇస్తూ ఈ ప్రాంతంలోని ఇతర సామాజిక వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. ఒకే కుటుంబ పాలనతో ఈ ప్రాంతంలో అట్టడుగు వర్గాలు అణిచివేతకు గురైనా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇతర పార్టీలు, ఇతర కులాలకు చెందిన వాళ్ళు రాజకీ యంగా ఎదిగితే కాంగ్రెస్ నాయకులు కొందరు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి ప్రభావిత గ్రామాలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో అనేక ఏండ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి కూడా భూనిర్వాసితులకు ఏమి చేయలేదని, ఈనాడు పదవిలో ఉండికూడా నిర్వాసితులకోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. పేదోళ్ళకు సేవచేస్తూ న్నానని ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజలకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవిందర్, జెడ్పీటీసి, సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు, నాగెల్లి సాంబయ్య, పాశం ఓదెలు, గద్దల శంకర్, కొండవేన ప్రభాకర్, వేగోళపు శ్రీనివాస్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అంతర్గాం బిజెపి బిసి సెల్ అధ్యక్షుని చేరిక

**- రామగుండంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్‌లో అంతర్గాం బిజెపి బిసి సెల్ అధ్యక్షుడు ఆదుముల్ల నరేష్



చేరారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రామగుండంలోకాంగ్రెస్ గెలుపునకు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నరేష్ మాట్లాడుతూ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం కోసం తనసాయశక్తుల పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, అంతర్గాం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్, గోలివాడ మాజీ ఎంపిటిసి రామ్మూర్తి గౌడ్, రెండు మండలాల కో ఆర్డినేటర్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గాదె సుధాకర్ తదితరులున్నారు.

## నూతన జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా మాజీ జడ్పీచైర్మెన్

లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని బామ్ని(కె) గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలు మంజూరు కాగా మంగళవారం రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్ భూమిపూజ చేయడం జరిగింది.

# కాగజ్‌నగర్‌లో గ్రీన్ బిజినెస్ ఎగ్జిబీషన్ ప్రారంభం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని వినయ్‌గార్డెన్‌లో మంగళవారం భారతీయ యువశక్తి ట్రస్టు ఆధ్వర్యంలో సిర్పూర్ పేపర్ మిల్లు సహకారంతో గ్రీన్ బిజినెస్ ఎగ్జిబీషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ యువశక్తి ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ పర్యావరణహిత వ్యాపారంపై ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రీన్ బిజినెస్ ఎగ్జిబీషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబీషన్‌లో దేశంలోని పలు రాష్ట్రాల నుండి గ్రీన్ బిజినెస్ వ్యాపారాస్థులను ఆహ్వానించడం జరిగిందని ఆయా రాష్ట్రాలలో వారు చేస్తున్న ప్రాజెక్టులను ఈ ఎగ్జిబీషన్‌లో ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. ఎగ్జిబీషన్ 3,4వ తేదీలలో రెండు రోజుల పాటు ఉంటుందని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ప్రాంతాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ మర్రి సురేందర్, సీజీఎం (కమర్షియల్) సురేందర్ బెహోని, సిర్పూర్ పేపర్ మిల్లు అవాగ్ భారతీయ యువశక్తి ట్రస్టు ఆపరేటింగ్ ఆఫీసర్ అరుణ వినోద్‌కుమార్ హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ యువశక్తి ట్రస్టు కాగజ్‌నగర్ క్లస్టర్ ప్రతినిధి కిరణ్, ఎన్‌జీఓ ప్రతినిధులు ఈర్ల సునిల్, శ్రీసాయి మహిళా మండలి ప్రతినిధులు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ మండలంలో ప్రజా ప్రతినిధులు పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని మాలను గొంది, బాలాన్ పూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ కార్యాల యాలను నిర్మించడానికి ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్‌లు కలిసి భూమిపూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భవన నిర్మాణంను నాణ్యతతో నిర్మించాలని సదరు గుత్తేదారుకు సూచించారు. సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, గ్రామ సర్పంచ్ సీత, తిరుపతి, సోము, ఎంపిటిసి లింగు, లచ్చు, సర్పంచ్ఉ భీమేష్, శ్రీనివాస్, మొతిరాం, పూర్కా విశ్వత్‌రావు, ఆత్రం అంబరావు, దశ్వంత్‌రావు, లింగు మడావి గుండయ్య, ఆత్రం దంబిరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## కెటిఆర్‌ను కలిసిన సంగ రమేష్‌యాదవ్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనేత సంగ రమేష్‌యాదవ్ మంగళవారం ధర్మపురిలో తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిసారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి వచ్చిన కెటిఆర్‌ను సంగ రమేష్‌యాదవ్ కలవడం రాజకీయ దుమారంగా మారి ప్రత్యేకతను సంచరించుకున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు అవాక్కయ్యారు.

## మంత్రి కెటిఆర్‌ను స్వాగతించిన హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

పురపాలక శాఖమంత్రి కెటిఆర్‌ను సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు స్వాగతించారు. కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద జిల్లాకు చేరుకున్న మంత్రి కెటిఆర్‌ను స్వాగతించడానికి జిల్లా ప్రతినిధులు, అధికారులతో పాటు హరి అశోక్‌కుమార్, కెటిఆర్‌కు పూలమొక్క ఇచ్చి తమ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్‌ల తరపున స్వాగతిస్తూ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో కోరుతున్న కోరికల వినతి పత్రాన్ని మంత్రి కెటిఆర్‌కు అందజేశారు.

## రామగుండం ఎమ్మెల్యేగా గెలిపించండి

**- టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ ప్రచారం**



గోదావరిఖని, ప్రభాతవార్త.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ కోరారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణంలో మంగళవానం ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరాస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం ఎన్నికల శంఖారావం ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుంటూ ఒక్కసారి అవకాశం కల్పించి, ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు గొర్రె అఖిల్ వర్మ, గొర్రె లక్ష్మి, అల్లెపు తిరుపతి,చెరుకు పైడి, బాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, చిట్యాల మోహన్ రెడ్డి తదితరులున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం అన్నదాతకు శాపంగా మారింది

**-రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



అధికారుల నిర్లక్ష్యం అన్నదాతకు శాపంగా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మెట్‌పల్లి ఎస్సారెస్పి కార్యనిర్వహణ అధికారికి కాంగ్రెస్ నాయకుడు సత్యంరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం నుండి మొదలుకుని మల్లాపూర్ మండలం వరకు వ్యవసాయ క్షేత్రాలకు నీరందించే డి 29 ఉపకాల్వ షెటర్స్ మూసివేయడంతో పొట్ట దశలో ఉన్న పొలాలకు సాగు నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పాలకుల నిర్లక్ష్యం, పై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఉప కాలువల నిర్వహణ తీరు గందరగోళంగా మారిందని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత ఎస్సారెస్పి అధికారులు మూసి ఉంచిన డి29 ఉపకాలువను తెరిచి యాధావిధిగా సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనియెడల నియోజకవర్గంలోని రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశిధర్‌రెడ్డి, నాయిని వెంకట్‌గౌడ్, మారంపల్లి శంకర్, ఆశోక్ యాదవ్, మల్యాల రవి, తోట సంతు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల, ఆశావర్కర్ల డిమాండ్లు వెంటనే పరిష్కారించాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

గత కొద్ది రోజులుగా ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్లు పరిష్కారించాలని సమ్మెబాట పట్టిన నేటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని ఆశావర్కర్ల, మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని జువ్వాడి సందర్శించి తన సంఘీభావం తెలిపారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ బంగారు తెలంగాణాలో ప్రతి వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఆయన



వెంట కాంగ్రెస్ నాయకులు, ఎంపిటిసి సత్యమ్మ, మల్లయ్య, జలపతిరెడ్డి, ఆనంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 5శాతం ఐఆర్ ఇచ్చి ఉపాధ్యాయులను అవమానించారు

**-ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 159 , 133ల ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు రెండవ పిఆర్సీలో భాగంగా పిఆర్సి కమీషన్ చేస్తూ 5శాతం ఐఆర్ ఇస్తున్నట్టుగా ప్రకటించడం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులను అవమానించడమేనని ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రకాల ధరలు మండిపోతున్న సందర్భంలో కనీసం 30శాతం ఐఆర్ ప్రకటించవలసి ఉండగా కేవలం 5శాతం ఐఆర్ ఇవ్వడమేనని ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వంలో ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదని, ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను సవరించి జూలై నెల నుండి 30శాతం ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులు కూడా తెలంగాణ బిడ్డలేనని, వారి యొక్క సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కమిట్‌మెంట్లు, ఇతర రాష్ట్రాల ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను పరిగణలోకి తీసుకుని ఫిట్మెంట్‌ను రికమెంట్ చేయాలని పిఆర్సి కమీషన్‌ను ఆదేశించడం సరైనది కాదని తెలిపారు. వెంటనే 30శాతం ఐఆర్ ప్రకటించాలని, లేని యెడల ఉద్యమిస్తానని తెలిపారు.

# హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్

**- పల్లె పల్లెకు విజ్ఞన్న**

జూలపల్లి, ప్రభాతవార్త :

గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు విజ్ఞన్న, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పాదయాత్ర చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల అందిస్తాం. మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ 500 రూపాయలకే వంట గ్యాస్ మంగళవారం సాయంత్రం మండలంలోని పాదయాత్రగా ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేయడం జరిగింది అని, జూలపల్లి నేను పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదు అని మండిపడ్డారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికీ అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా



ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్, లోక జలపతిరెడ్డి, గండు సంజీవ్, పొట్యాల శంకర్, సిరికొండ కొమురయ్య, కొమ్ము పోచాలు, బండి స్వామి, బొట్ల వెంకటేష్, కొప్పుల శ్రవణ్, ఇల్లందుల కనకయ్య, చిగుర్ల బీరయ్య, పొట్యాల బీరయ్య, చిగుర్ల శ్రీనివాస్, మహంకాళి అంజయ్య, కనకట్ల నర్సింగం పాల్గొన్నారు.

# అబ్బాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త :

ఉచిత పశువైద్య శిబిరం, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో భాగంగా ఉచిత గర్భాకోశ వ్యాధులకు చికిత్స శిబిరం, చూడి పరీక్షలు దూడలను నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతును ఉద్దేశించి మండల డాక్టర్ అజారుద్దీ మాట్లాడుతూ ప్రతి రైతు పాడి పశువులను విధిగా పెంచుకోవాలని సూచించారు. పశుగ్రాసాలు కూడా పెంచి పాడిపశువులను పోషించడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారుల ద్వారా మేలు జాతి పాడి పశువుల సంతతిని వృద్ధి చేసుకోగలరని సూచించారు. ఈ శిబిరం 42 పాడి



పశువులకు గర్భకోశం పరీక్షలు, కృత్రిమ గర్భధారణ 4, దూడలలో నట్టల నివారణ మందు 38, నిర్వహించి ఉచిత మందులు అందించినారు. గోపాలమిత్ర మోహన్‌రెడ్డి, మండ మల్లేశం, విజేందర్, పాల కేంద్రం అధ్యక్షుడు సంబోగి శంకరయ్య, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



# కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమితులైన కూన రాకేష్‌ను మంగళవారం కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు నూతనంగా నియమితులైన కూన రాకేష్ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రచార కమిటి చైర్మెన్ మధు యాస్కిగౌడ్, టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్‌రాజ్, మామిడి రాజశేఖర్‌రెడ్డి, బద్దం సుధాకర్‌రెడ్డి, కోరె రాజ్‌కుమార్, నీరటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఐఆర్ ప్రకటన పట్ల నిరసన

ఎలిగేడు, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా ఐదుశాతం మధ్యంతర భృతి ప్రకటించడానికి నిరసిస్తూ సుల్తాన్‌పూర్ పాఠశాలలో మధ్యాహ్నభోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు పెండింగ్ డీఏలు ఆవిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రచారి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామ్మోహన్, కెవిఎన్ మూర్తి పద్మ, రమాదేవి, తిరుపతి, బి.బాలకృష్ణ, శ్రీనివాస్, స్రవంతిలు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంఘం కమిటీల సభ్యులను సన్మానించిన సదయ్యగౌడ్

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పడగా వారిని గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్యగౌడ్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షులు బుసారపు నర్సయ్య గౌడ్, పల్లె వీరస్వామి గౌడ్, పూదరి వెంకటేష్‌గౌడ్, ఆకుల తిరుపతిగౌడ్, బుసారపు రమేష్‌గౌడ్, కోటగిరి పర్శరాములుగౌడ్, బుసారపు లస్మయ్యగౌడ్, బాలసాని భూమయ్యగౌడ్, బుసారపు శ్రీనివాస్‌గౌడ్, బత్తిని లచ్చయ్యగౌడ్, కోటగిరి నారాయణగౌడ్, అనగోని శ్రీనివాస్‌గౌడ్, వడ్లకొండ మోహన్‌గౌడ్, ఆకుల కనకయ్యగౌడ్, పల్లె నారాయణగౌడ్, శ్రీహరిగౌడ్, అంజయ్యగౌడ్, బుర్ర దేవేందర్‌గౌడ్, అధిక సంఖ్యలో గౌడ కులస్థులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను విమర్శించే స్థాయి విజయ రమణా రావుకు లేదు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మంత్రి కెటిఆర్‌ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావుకు లేదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మున్సిపల్‌చైర్ పర్సన్ ముత్యం సునీత, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు, పారుపల్లి గణపతి, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో మంత్రి కెటిఆర్ సభ విజయవంతం కావడంతో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకు మతి భ్రమించిందనని, రోజు రోజుకు బిఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అర్ధరహితపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి అంటేనే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని, నియోజక వర్గంలో గతంలో జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాలంలోనే ఎమ్మెల్యే చేసి చూపించారని, కేవలం ప్రెస్ మీట్లకు, రాస్తారోకోలకు, ధర్నాలకు పనికి వచ్చే విజయరమణా రావు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ప్రపంచ దేశాలు గర్వించే విధంగా ఐటి రంగాన్ని అభివృద్ధి పరిచి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న డైనమిక్ లీడర్ తారక రామారావు అని, అలాంటి వ్యక్తిని విమర్శిస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అనంతరం నియోజక వర్గంలో నేటి నుంచి ఎమ్మెల్యే యాత్ర కొనసాగుతుందని, చిన్న కాలువల గ్రామంలో ఉదయం ఏడుగంటలకు ప్రారంభమై చిన్న కాలువల నుంచి గ్రామ దర్శిని యాత్ర మొదలవుతుందని, చిన్న బొంకూర్, మియాపూర్, సుద్దాల గ్రామాలలో కొనసాగుతుందని, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, కోట వీణ రాజమల్లా రెడ్డి, అనుబంధ సంఘాల ధీకొండ భూమేష్, కుమార్, బోయిన రాజమల్లయ్య, సుశ్యాం, తిప్పారపు దయాకర్, శీలం శంకర్, మైలారం నారాయణ, కల్వల లావణ్య, గుర్రాల శ్రీనివాస్, గొట్టం మహేష్‌లతోపాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి కెటిఆర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెళ్తారన్న ముందస్తు సమాచారం మేరకు మంగళవారం ఆశా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు మంత్రి కెటిఆర్ క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించేందుకు వెళ్లగా, అరెస్ట్ చేసి, సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటన ఉండటంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, తమ అరెస్టలతో తమ ఉద్యమాన్ని నిరసన కార్యక్రమాలను ఆపలేరంటూ ఆశా కార్యకర్తలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, సిర్రం గాయత్రి, రేణుక, సుంకపాక లక్ష్మి, కత్తి మమత, రెండవ ఎఎన్ఎంలు వజ్ర, రమాదేవి, పద్మ ఉన్నారు.

## పదోన్నతులతో కూడిన బదిలీలకై చొరవ చూపండి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయిల పదోన్నతులు బదిలీల ప్రకియా పూర్తి చేయవలసిన అవసరం ఉందని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా పదోన్నతుల కోసం సుదీర్ఘ నిరీక్షణ చేస్తున్న ఉపాధ్యాయిలకు ప్రస్తుత పదోన్నతులపై ఎంతో ఆశ పెట్టుకున్నారని అన్నారు.పదోన్నతుల పేరుతో బదిలు చేస్తుమనడం సరికాదని,కేసులకు కౌంటర్ దాఖలు చేసి మార్గం సుగమం చేసి పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమానథ్ రెడ్డి తిరుపతి,రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఐదో రోజు ఈ పంచాయితి ఆపరేటర్ల సమ్మె

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

ఈ పంచాయితి ఆపరేటర్ల సమ్మె మంగళవారం ఐదో రోజు నిర్వహించారు.విరికి బిజెపి పార్టి జిల్లా ప్రధాన కర్యదర్శి రెడ్డబొయిన గోపి సంఘిభావం తెలిపారు. ఈ సందర్బంగా గోపి మాట్లాడుతూ ఈ పంచాయితి ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరం అయ్యేవంత వరకు బిజెపి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో అంగన్‌వాడి, అశా కార్యకర్తలు,ఈ పంచాయితి ఆపరేటర్లలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పరిష్కరించకుండా దాట వేయడం జరుగుతుందని అన్నారు.


## జూట్ బ్యాగ్ తయారీ కోర్సు నేర్చుకునేందుకు దరఖాస్తుల స్వీకరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఎంఎస్ఎంఇ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి ద్వారా జూట్ బ్యాగ్ తయారీలో శిక్షణ ఇచ్చేందుకు స్థానిక మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణకు అర్హత, ఆసక్తి కలిగిన ఉద్యోగుల కుటుంబ, మహిళలు, పరిసర ప్రభావితగ్రామాల మహిళలు దరఖాస్తులతోపాటు విద్యార్హత సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు జత చేసి జిఎం కార్యాలయంలో అందజేయాలని, వివరాలకై పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించాలని, దరఖాస్తులకు ఈ నెల 7 ఆఖరు తేదీ అని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



సిరిసిల్ల మార్కెట్ కమిటి నూతన పాలకవర్గ మంగళవారం ప్రమాణ స్వీకరం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్,జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటి కృషి చేయాలని అన్నారు. రైతులకు అత్యున్నతమైన సేవలందించాలని అన్నారు. అధ్యక్షురాలు పుసపల్లి సరస్వతి,వైస్ చైర్మన్ బండారి శ్యాంప్రసాద్,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, ఎంపిపి మానస,జడ్పిటిసి పూర్ణణి లింగరెడ్డి, నాయకలు బొల్లి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు పుట్టినిల్లు సుల్తానాబాద్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్ది, ఎంతో మంది క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రోత్సహిస్తూ క్రీడలకు పుట్టినిల్లుగా సుల్తానాబాద్ మారిందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, ట్రస్మా జిల్లా సెక్రటరీ బుచ్చిరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ఐపిఎస్ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహిస్తున్న 67వ ఎస్‌జిఎఫ్ కబడ్డీ, కోకో పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే క్రీడా రంగంలో సుల్తానాబాద్ ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఎన్నో రాష్ట్ర స్థాయి పోటీలను సీనియర్ క్రీడాకారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించిన ఘనత సుల్తానాబాద్‌కు దక్కిందని అన్నారు. పోటీల్లో 4 మండలాల నుంచి 350 మంది క్రీడాకారులు, 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని, వీరికి భోజన వసతులు కల్పించిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, పోటీలను ప్రారంభించారు.సాయంత్రం ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఎస్‌జిఎఫ్ జోనల్ కన్వీనర్ సంధ్యారాణి, మండల కన్వీనం దాసరి రమేష్,అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారులు గెల్లుమధూకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, ఇక్బాల్, సంపత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ఆది శ్రీనివాస్**

రుద్రంగి, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. 6 గ్యారంటీలు, ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా తిరుగుతూ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, బైరా గంగా మల్లయ్య, పల్లి గంగాధర్, గండి నారాయణ, తర్రె లింగం, గంధం మనోజ్, మనితేజ, పోగుల మహేష్, కట్కూరి దాసు, దయ్యాల శ్రీనివాస్, స్వర్గం పరందాములు, పిట్టల నర్సయ్య, ద్యావల దిలీప్, కొమిరె గంగా నర్సయ్య, గండి అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి ఎంపీపీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ ఎంపిపి బిఆర్ఎస్‌లో మంగళవారం కేటిఆర్ సమక్షంలో పార్టీలో చేరాడు. సిరిసిల్ల పర్యాటనలో మంత్రి కేటిఆర్ బిజెపి వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోపు బాలరాజుని మంత్రి కేటిఆర్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,చెల్మడ లక్ష్మినారయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం భాజాపాలో నాయకత్వ సంక్షోభం?

## - అభ్యర్థుల కోసం వెతుకులాట

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో నాయకత్వ సంక్షోభం ఏర్పడినట్లు కనిపిస్తుంది. జాతీయ స్థాయిలో భారత పార్లమెంట్‌లో అత్యధిక మెజారిటీతో ఏకైక రాజకీయ పార్టీగా రెండు పర్యాయాలు అవలీలంగా నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీకి నాయకత్వ సంక్షోభం అంటే నిజానికి నమ్మటకం కలిగే సమస్య కాదు. నిజానికి అదే పరిస్థితులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు రాజకీయ పరిశీలకులు, వాస్తవానికి కొంత కాలం క్రితం వరకు అలాంటి సమస్యలు లేవు. కానీ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో బిజెపికి ఉన్న ఇద్దరు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి, రాజీనామా లేఖలు పార్టీ కార్యాలయాలకు పంపించే వరకు అంత పెద్ద రాజకీయ పార్టీకి సమాచారం లేదా ఒక వేళ తెలిసిన ఎవరూ పట్టించుకోలేదా అని పలువురు చర్చించుకుంటున్నారు. దాదాపుగా ఎన్నికల సమయం దగ్గర పడ్డాక ఆ పార్టీ టికెట్ ఆశించి కౌశిక హరి భాజాపాకు రాజీనామా చేశారు. ఇక ఆయన రాజకీయ భవిష్యత్ కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇక పార్టీ టికెట్ నూటికి నూరు శాతం ఖరారు అయ్యాక మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పార్టీకి రాజీనామా చేశారు. సోమారపు సత్యనారాయణ రాజీనామా చేస్తారని, దాదాపుగా ఈ ప్రాంతంలో ప్రచారం అప్పటిప జరిగింది. అంటే ఒక జాతీయ పార్టీ అంటే కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న పార్టీ మరి తెలంగాణ రాష్ట్రంలో ఈ సారి అధికారం చేపట్టాలని, కేంద్రంలోని హోం మంత్రి లాంటి మహామనులు ఎన్నికల వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిస్తున్న భాజాపా నాయకుల కనుసన్నలలో పార్టీ ఉన్నదా లేదా అని అనిపిస్తుంది. అంటే బిజెపి లాంటి క్రమశిక్షణ కలిగిన రాజకీయ పార్టీలో పార్టీ శ్రేయోభిలాషులు, పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుపోయే క్రియాశీల కార్యకర్తలు లేరా అని పార్టీ నిజాయితీని అనుమానించే పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. జిల్లాలో ఇలాంటి రాజకీయ నాయకులు ఉన్నందువలన ఇలాంటి దుస్థితి దాపురించిందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం రామగుండం అసెంబ్లీ నుంచి బిజెపి పార్టీకి నామినేషన్ వేసి ప్రచారం చేసే సత్తా కలిగిన అభ్యర్థి కనబడటం లేదని పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేయోభిలాషులు వాపోతున్నారు. మొత్తం మీద రామగుండంలో భాజాపా నాయకత్వం సమస్యగానే ఉంది.

# మంథని నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

## - బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో విసిగి పోయారని వారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పును కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పార్టీ కార్యలయంలో భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలానికి చెందిన పలువరు మాజీ సర్పంచ్‌లు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో మహిళలకు సముచిత స్థానం ఉంటుందని చారిత్రక నిర్ణయం ద్వార బిజెపి దేశంలోని చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ 33 శాతం అమలు చేసేవిధంగా చట్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, మల్హర్ మండల



అధ్యక్షుడు ముడుతన పల్లి ప్రబాకర్, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, నాయకులు గంగాధరి సమ్మయ్య, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బూడిద తిరుపతి, పులిగంటి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నాటిక పోటీలకు పెద్దాపూర్ క్యాంపు గురుకుల కళాశాల విద్యార్థులు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త:** మెట్‌పల్లి మండలానికి చెందిన పెద్దాపూర్ క్యాంప్‌లో తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి నాటిక(స్కిల్) పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జగిత్యాలలోని ప్రధాన నగరంలో గల నూతన సమీకృత కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రభుత్వం ద్వారా స్వీప్-2023 జిల్లా స్థాయిలో స్కిట్ పద్య పాటల పోటీలను నిర్వహించారు. పెద్దాపూర్ క్యాంప్ గురుకుల బాలుర జూనియర్ కళాశాల నుండి 22 మంది విద్యార్థులు సమాజాన్ని ప్రతిబింబించే ఓటర్లను చైతన్యపరిచే 10 నిమిషాలు నిడివిగల నాటికను ప్రదర్శించి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా,అదనపు కలెక్టర్ లతలచే ప్రశంసాలు అందుకున్నారు. రాష్ట్ర స్థాయి నాటిక పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారాని తెలిపారు. అలాగే అంబాసిడర్‌గా జగిత్యాల జిల్లా పక్షాన పదిమందిలో ప్రణీత్, అరుణ్‌కుమార్ ( ఇంటర్) ఎంపికయ్యారాని తెలిపారు. సంస్కృత ఉపన్యాసకులు ప్రముఖ పద్యకవి బి.వెంకట్ ఈ విద్యార్థులకు మార్గనిర్దేశకులుగా వ్యవహరించారు.




# గ్యారెంటీ లేని పథకాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలో ప్రజలు నమ్మేస్థితిలో లేరని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లోకపేట, ముప్పిరితోట, రాములపల్లె, ఒకల్దేవ్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలని ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. దేశంలో ఎక్కడ అమలు చేయని పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతు బీమా రైతు బంధు షాది ముబారక్,కళ్యాణలక్ష్మీ,కేసీఆర్ కిట్ దళిత బంధు,బీసీ బంధు పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని నాయకులు ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబితే మోసపోవద్దని కోరారు. పెద్దపల్లిలో గులాబీ పార్టీ గెలుపు ఖాయమని ఎవరెన్ని అవాకులు చివాకులు పలికిన ప్రజలు టిఆర్ఎస్ వెంటే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక



రాజనరసయ్య, ఎంపిపి స్రవంతి, సర్పంచులు దేవరనేని ప్రభావతి, ఐలయ్యయాదవ్, సౌమ్య, విజేందర్‌రెడ్డి, సర్పంచుల పురం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్నేని సుధాకర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు ప్రసాదరావు, వేణు, మాధవరావు, మల్లేశం, ముత్యం లచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితీలకు

# చేరుకున్న బతుకమ్మ చీరలు

**కమాన్‌పూర్ - ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండల కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయితీల వారిగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంపిడివో విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 9 గ్రామపంచాయితీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి శేషయ్యసూరి, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌తో పాటు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేశానికి వెన్నెముక లాంటిది మీడియా

## - కేరళ ఎంపీ బెల్లీ బేహనాన్



**వేములవాడ, ప్రభాతవార్త:** దేశానికి పత్రికలు, మీడియా వెన్నెముక లాంటివని కేరళ రాష్ట్రంలోని చాలాక్కుడి ఎంపీ బెల్లీ బెహనాన్ అన్నారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్, కేయుజే ఆధ్వర్యంలో జాతీయ జర్నలిస్టుల సెమినార్ మంగళవారం నిర్వహించారు. కొచ్చిన్ సమీపంలో గల ఆలువ హిల్ స్టేషన్‌లో జర్నలిస్టుల జాతీయ సెమినార్‌తోపాటు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ బెల్లీ బెహనాన్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న పత్రికలు, మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వర్ధిల్లి వెంకన్న, కార్యదర్శి అబ్దుల్లా, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఆవారి భాస్కర్, జాతీయ కౌన్సెల్ సభ్యులు తిరుపతి నాయక్‌లను ఎంపి శాలువాతో సన్మానించి, మెమోంటో అందజేసి, ఘనంగా సత్కరించారు. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ అధ్యక్షులు వినోద్ కోహ్లీ, ప్రధాన కార్యదర్శి సభా నాయక్‌లతోపాటు 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని

# ప్రారంభించిన ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, కార్యదర్శి అనిల్ రెడ్డిలు గ్రామ పాలకవర్గ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అదే విధంగా పద్మశాలి సంఘం, మహిళా సంఘాల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఓట్లు అన్ని నాకే వేయాలని, ఒక్క ఓటు కూడా వేరే వారికి వెళ్లకూడదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కోరారు. గూడూరు గ్రామాన్ని ఎమ్మెల్సీ అయినప్పటి నుండి గత రెండు సంవత్సరాలుగా 8 కోట్ల నిధులతో గూడూరును అభివృద్ధి చేశానని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే శివాలయాన్ని, గౌడ కులస్థులకు రేణుక ఎల్లమ్మ దేవాలయంను, గూడూరు గ్రామంలో స్పోర్ట్స్ స్టేడియం ను కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి ఎమ్మెల్యేగా పంపామని గ్రామస్థులను కోరారు. మూడోసారి సిఎంగా కేసీఆర్ అవుతారని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. గ్రామంలో 260 గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పల్లవి, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ రావు, ఎంపివో విమల, సిఐ సంజీవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న సదరం స్లాట్ బుకింగ్

## - ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

**ముత్తారం, ప్రభాతవార్త:** దివ్యాంగుల వైద్యా నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 4న బుధవారం ఉదయం 11.35 నిమిషాల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు అక్టోబర్ 5నాటి, దృష్టి లోపం ఉన్న వారు ఈ నెల 12నాటి,మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఈ నెల 19నాటి, వినికిడి లోపం ఉన్న వారు ఈ నెల 26నాటి, స్లాట్ నమోదు కోసం అక్టోబర్ 4న ఉదయం 11.35 నిమిషాల నుంచి మీ సేవా కేంద్రాల్లో నమోదుచేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని ఎంపిడిఓ తెలిపారు.

# ప్రారంభానికి సిద్ధమైన అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్

- నేడు మంత్రి గంగుల, వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభం
- నగర పాలక సంస్థ రూ.2కోట్ల నిధుల ద్వారా మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణం
- నగరంలో మొట్ట మొదటి యాంత్రీకృత ధోభీ ఘాట్ ఏర్పాటు: మేయర్ సునీల్‌రావు
- మరో ధోభీ ఘాట్ నిర్మాణంకు ప్రత్యేక చర్యలు




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రజకుల కుల వృత్తిని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణంకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 34వ డివిజన్ గోదాంగడ్డ ప్రాంతంలో రూ. 2కోట్ల నిధులతో రాష్ట్రంలోనే 3వ అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణం చేశామని మంగళవారం మేయర్ తెలిపారు. అత్యధునికి టెక్నాలజీ కలిగిన యంత్రాలు, సకల సౌకర్యాలతో ధోభీ ఘాట్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామన్నారు. బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేతులమీదుగా లాంచనంగా ప్రారంభోత్సవం చేసి, రజక సంఘాలకు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. రజకులకు అన్ని సౌకర్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగా మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణం చేశామన్నారు. ఈ మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణంపై రజక సంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. నగరంలో రజకుల డిమాండ్ మేరకు మరో ధోభీ ఘాట్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఉద్యోగులకు మధ్యంతర భృతి 20 శాతం ఇవ్వాలి

- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులు తెలంగాణ ప్రజలను ఏక తాటిపైకి తీసుకువచ్చి, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించి, యువకులు, విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకొని పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సైతం ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం జరగడం లేదని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీసం 20 శాతం మధ్యంతర భృతి ఇవ్వాల్సి ఉండగా కేవలం 5 శాతం మధ్యంతర భృతి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. 317 జీఓతో జోనల్ విధానంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, తల్లి ఒకచోట, తండ్రి ఒకచోట ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తుంటే పిల్లలు మరో చోట ఉండాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఓపీఎస్‌ను అమలు చేస్తామని, 317 జీఓను పునః పరిశీలించి, ఉమ్మడి జిల్లా కో జోన్ ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్‌ను మల్టీ జోన్‌గా ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను సంవత్సకాలంలో భర్తీ చేస్తామని అన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తన తప్పును సరిదిద్దుకుని మధ్యంతర భృతి 20 శాతం ఇవ్వాలని, తుది నివేదిక అనుగుణంగా ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా ఫిట్ మెంట్ ప్రకటించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, సయ్యద్ అఖిల్, దన్న సింగ్, మెతుకు కాంతయ్య, కుర్ర పోచయ్య, లయక్, మహమ్మద్ భారీ, శేహెన్ష, వంగల విద్యాసాగర్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డిటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యారంగాభివృద్ధి ఆకాంక్షించే విద్యాభిమానులు హాజరై విజయవంతం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల ఆవరణలో డిటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు యాంసాని ఉమారాణి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యులు రాజిరెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.. గత రెండున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తి పరమైన సమస్యలపై, విద్యారంగ సమస్యలపై సరైన రీతిలో స్పందిస్తూ అట్టి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్న డిటిఎఫ్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విద్యా, వైజ్ఞానిక మహాసభలను మహబూబ్ నగర్‌లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో ఉపాధ్యాయ, విద్యారంగ, వ్యవసాయరంగం, ఇతర సామాజిక అంశాలపై పేరొందిన వక్తలచే ఉపాన్యాసాలు ఉంటాయని తెలిపారు. కావున అక్టోబర్ 15, 16,17 తేదీలలో ఈ మహాసభలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు పి.నర్సయ్య, చకినాల దేవేందర్, బి.రమేష్, మండలాల ప్రధాన బాధ్యులు ఏ.సంపత్‌రావు, ఎం.శ్రీనివాస్, ఎం.రాంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను

# కలిసిన కాలనీవాసులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** మహిళా బిల్లు సాధన కోసం పోరాటం చేసి విజయం సాధించిన సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్సీ, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకే అందజేసి, అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో పొలవేన ప్రశాంత్, సలేంద్ర కొమురయ్య, ఉదారి లక్ష్మణ్, గుర్రాల రాకేష్ తదితరులున్నారు.



## ఉచిత బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్ పంపిణీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంగళవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హాలింకో వారు సంయుక్తంగా పెద్దపల్లి నియోజక వర్గం దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్‌ను పంపిణీ కార్యక్రమం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు 121 బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోల అనిత, సుష్మ, పెద్దపల్లి సిడిపిఓ, సూపర్ వైజర్స్, సఖి, డిహెచ్ఈడబ్ల్యూ, ఐసిపిఎస్ పోషణ అభ్యాన్ టీం సభ్యులు తదితరులున్నారు.



# కరీంనగర్ వార్త

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను

# తక్షణమే పరిష్కరించాలి

- ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కటికెరెడ్డి బుచ్చన్న యాదవ్



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులు కటికెరెడ్డి బుచ్చన్న యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీల 23 రోజుల సమ్మె సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారని, వారి కనీస 26వేలు ఇవ్వాలని, వారి న్యాయమైన డిమాండ్స్‌ని పరిష్కరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సమ్మె చేయని డిపార్ట్మెంట్ లేదని, వారి సమసన్యలను పరిష్కరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు. అంగన్వాడీలతో వెట్టి చాకిరి చేపించుకుంటూ శ్రమదోపిడీ చేస్తూ వారి వేతనాలు అడిగితే పెంచపోవడం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే వారిని ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని బుచ్చన్న యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజిత, రాజేశ్వరి, కవిత, మమత, రూప, కళాన్యణి, పద్మ, రమాదేవి, రాణి, మాధవి, శైలజ, స్వరూప, శోభారాణి, లక్ష్మి, పార్వతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పరుగు పోటీలలో

# ఆర్విన్‌ట్రీ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కరీంనగర్ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన పరుగు పోటీలలో ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 800 మీటర్ల పరుగు పందెం విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థి పి.కృష్ణ బంగారు పతకాన్ని, 2 కిలోమీటర్ల పందెంలో రజక పతకాన్ని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యాడని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఈ పథకాలను పాఠశాలల చైర్మన్ రమణరావు విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని, అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో విచారణ జరిపిన ఏసీపీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున ఏసీపీ టి కరుణాకర్ రావు గత వారం రోజుల కిందట నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో భాగంగా విచారణ నిమిత్తం సాక్షులను, కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోహెడ మండలానికి చెందిన రాగుల తిరుపతి అను యువకుడిని తహాశీల్దార్ కార్యాలయంలో గిర్దావార్-1 గా పనిచేస్తున్న పూదరి రాజు తనను కులం పేరుతో దూషించాడని, భయభ్రాంతులకు గురి చేశాడనే పోలీస్ ఫిర్యాధు మేరకు కేసును విచారణ జరిపినట్లు ఏసీపీ కరుణాకర్ రావు తెలిపారు. ఇందులో తహాశీల్దార్ ఇప్ప నరేందర్, ఎస్సై సామల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# అఖిలపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో.. అంటుకున్న పివి జిల్లా ఏర్పాటు కుంపటి

**- ప్రకటించే దాక కొనసాగుతుంది ఐక్య ఉద్యమం.. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



భారతదేశం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి, దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహ రావు పేరున హుజురాబాద్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలంటూ గత ఏడు సంవత్సరా లుగా రగులుతున్న ప్రజా ఉద్యమా లను ఈ ప్రాంత ప్రజల మనోభావాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపెద్ద మనస్సుతో ఆలోచించి, మహానీయుని పేరున పివి జిల్లా ఏర్పాటు చేయక తప్పదని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం సాయంత్రం హుజురాబాద్‌లో అఖిల పక్షాలు, ప్రజాసంఘాలు జెఎసి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జెఎసి నేత హన్మంతుగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీని యర్ నేత ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జెఎసి నేత వేల్పుల రత్నంలు హజరైయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత హుస్నాబాద్, హుజురాబాద్‌లను కలుపుకుని పివి జిల్లా ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంత అఖిల పక్షాల, రాజకీయ పార్టీల నేతలు, మేధావి వర్గాలు, ప్రజా సంఘాల డిమాండ్ మేరకు హుజురాబాద్‌ను పివి నర్సింహారావు పేరున జిల్లా ఏర్పాటుకు 13మండలాల ప్రజలు కలిసి వస్తున్నారని పెద్దిరెడ్డి అన్నారు. హుజురాబాద్‌లో వారు నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించి పెడతారని పెద్దిరెడ్డి అన్నారు. జిల్లా ఏర్పాటు కోసం అంటుకున్న ఈ ప్రజా ఉద్యమం, ఇక చల్లారే ప్రసక్తేలేదని, అధికార ప్రభుత్వం హుజురాబాద్ ప్రజల మనోభావాలను గుర్తించాలని ఈశ్వర్‌రెడ్డి గుర్తు చేసారు. ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురా బాద్ భవిష్యత్తు రానున్న తరాలకు భవిష్యత్తు తలచుకుంటేనే బెంగగా ఉందన్నారు. ముగ్గురు నేతలు హుజురాబాద్ ప్రాంత ప్రజానానికి అభయం ఇవ్వాలని ఐక్య జెఎసి నేతలు డిమాండ్ చేసారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, సైదాపూర్ ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, బిసి సంఘాల నేత పొనగంటి మల్లయ్య, చందుపట్ల నర్సింహారెడ్డి, మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, రవీందర్‌రెడ్డి, జయవర్ధన్‌లతో పాటు పలు మండలాల నుండి 500మందికి పైగా ప్రజా సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు పలువురు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయాలని ప్రైవేటు ఆసుపత్రి ముందు బైఠాయించిన యువతి

వీణవంక, ప్రభాత వార్త:

నాకు న్యాయం చేయాలని కోరుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసన తెలిపిన సంఘటన మంగళవారం వీణవంక మండల కేంద్రంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి వీణవంక మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆర్ఎంపి డాక్టర్ అన్వర్ నిర్వహి స్తాడు. అందులో వీణవంక సరిహద్దులో గల శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెందిన ముస్లీం యువతి నర్స్ గా పనిచేస్తున్న క్రమంలో డాక్టర్ అన్వర్ లైంగిక వేధింపుల గురిచేస్తున్నడని అంతేకాకుండా అతనికి సహకరించిన మరో ఇద్దరిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 8 రోజుల క్రితం అత్యాచారం చేశారు. గత రెండు రోజుల క్రితం బాధితురాలు బంధువుకు ఫోన్ చేసి ఫోన్ లో వ్యభిచారి లాంటిదని మాట్లాడిన వీడియోను విన్న బాధితురాలు మనోవేదనకు గురై మంగళవారం తన తల్లితో ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆసుపత్రి ముందు బైఠాయించడంతో డాక్టర్ అన్వర్‌తో మరో ఇద్దరు షట్టర్ మూసి ఆసుపత్రి నుండి పరారైనట్లు బాధితురాలు తెలిపింది. బైఠాయించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వారింపజేసేం దుకు ప్రయత్నం చేసిన తన వెంట తెచ్చుకున్న



కత్తిని గొంతు దగ్గర పెట్టుకుని నన్ను ముట్టుకుంటే ఇక్కడే కొసుకుని చనిపోతానని తెగేసి చెప్పడంతో పోలీసులు విరమించుకున్నారు. ఆ ముగ్గురిపై చర్యలు తీసుకునే అంత వరకు నిరసనను విరమించేది లేదని తెలిపింది.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ చారిత్రాత్మక పోరాట ఉద్యమకారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖిత పూర్వక హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. లకింపూర్, కేరి ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్త బ్లాక్ డే లో భాగంగా మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ లకింపూర్, కెరిలో నలుగురు రైతులు ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు, ఆశిష్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతాంగానికి ఇచ్చినటువంటి లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విత్తన చట్టాన్ని పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యవ సాయ రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు దండిగారి సతీష్, శ్రీకాంత్, కన్నం సదానందం, కిషోర్, రాజకుమారి, లింగారెడ్డి, సురేష్, సమ్మయ్య, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రంజీత్ కుమార్ గౌడ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గండి రంజీత్ కుమార్ గౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని మంగళారం జారీ చేశారు. ఈ సందర్భంగా రంజీత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల డిమాండ్ల కోసం గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని ఆయన అన్నారు. గతంలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న హక్కులకై ఉద్యమం చేసిన సంఘటనలు ఉన్నాయని రంజీత్ కుమార్ గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైనే ప్రభుత్వానికి సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రికి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తానని తెలిపారు.

# వికలాంగులకు ఆర్టీసి రాయితీ బస్సు పాసుల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారం గ్రామంలో పలువురు దివ్యాంగులకు ఆర్టీసి బస్సుల్లో రాయితీపై బస్ పాసులను మంజూరు కోరుతూ సర్పంచ్ రాసమల్ల హరీష్, జగిత్యాల డిపో అధికారులను కోరగా దివ్యాంగుల అర్హతలను పరిశీలించి అర్హులైన దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌లను మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులు పంపించిన 27 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను సర్పంచ్ హరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు కరుణాకర్, నరేష్, మాజీ సర్పంచ్ కోరే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, తాజాగా రాష్ట్ర పర్యటన సందర్భంగా ప్రధాని పసుపు బోర్డు ఏర్పాటు రాష్ట్రంలో గిరిజన విశ్వ విద్యాలయం మంజూరు వంటి సాహోసోపేతమైన నిర్ణయాలను ప్రకటించడం నిదర్శమని మల్యాల మండలం బిజెపి నాయకులు పేర్కొన్నారు. ప్రధాని ప్రకటనపై ధన్యా వాదాములు తెలిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రానికి ప్రధాని ఎప్పుడు వచ్చిన ఏకవచనంతో ఏం చేశారని వస్తున్నారని సిఎం కేసీఆర్ వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడే వారు కొండగట్టు దేవస్థానం అభివృద్ధి 500 కోట్లు ఇస్తామని ప్రకటించి 8 నెలలు గడిచిందని, నిధులు మంజూరు చేశాకే జగిత్యాల జిల్లాలో మంత్రి కేటిఆర్ అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, కొక్కెర శ్రీనివాస్, కటకం లత, గాండ్ల శ్రీనివాస్, కొక్కిర మల్లేష్ యాదవ్, పొన్నం సాయికుమార్, రమ పాల్గొన్నారు.

# కుల సంఘాలకు పెద్దపీట

**-బిఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్‌లు**

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని కులసంఘాలకు సిఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూన్నారని ప్రభుత్వ విప్, హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన 50 ముదిరాజు కులస్థులు గ్రామ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి పుల్లారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ విప్ స్వగృహానికి రాగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కుల సంఘాలకు కేసీఆర్ ప్రభుత్వం ఆశీస్సులు ఉంటాయని, ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టి బడుగులు ఆశాజ్యోతిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :

పెంచికల్‌పేట్ మంలంలోని మంగళవారం రోజున ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పర్యటించి పలు సంక్షేమ పథకాలకు శంకుస్థాన చేశారు. పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి నుండి పెంచికల్‌పేట్ వరకు 94 లక్షలతో నిర్మించబోతున్న బీటి రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అలాగే బొంబాయిగూడ గ్రామ పంచాయతీలోని ఎర్రగుంటకు వెళ్లే ఉచ్చమల్ల వాగుపై 2 కోట్లతో నిర్మించబోతున్న రోడ్డు బ్యామ్‌కి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కందుల సంధ్యారాణి

- ఎమ్మెల్యే కోరుకంటిపై అభియోగాలు
- స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేస్తా
- ఆడబిడ్డగా ఆశీర్వదించాలని వేడుకుంటాను

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి జడ్పీటీసి సభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కందుల సంధ్యారాణి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ విషయం ప్రకటించారు. కందుల సంధ్యారాణి గతంలో కూడా రామగుండం అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నం చేశారు. ఆ మధ్య కాలంలో కోరుకంటి చందర్‌కు కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఆమె చందర్‌కు మద్దతు ఇచ్చింది. ఆయన ఎమ్మెల్యేగా గెలుపొం దాక చందర్ తనను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రయత్నిం చినట్లు ఆమె అభియోగం చేశా రు. రాజకీ యంగా వారిద్దరికి ఏర్పడిన పొరపొ చ్చాల ఫలితంగా ఇద్దరి మధ్య సఖ్యత దూరమైంది. ఫలితంగా సంధ్యారాని కూడా పార్టీ అధిష్టానం తనకు మహిళా అభ్యర్థిగా గుర్తించి



తనకు పార్టీ టికెట్ ఇవ్వాలని, చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. పార్టీ అధ్యక్షులు కెసిఆర్ సిట్టింగ్‌లకే టికెట్ ఇచ్చిన కారణంగా ఆమెకు ఈ సారి టికెట్ లభించలేదు. దీనికి తోడు ఇద్దరి మధ్య విబేధాలు ఉన్న ఫలంగా ఆమె పార్టీకి రాజీనామా చేసి, స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఎన్నికల్లో పోటీ ఎలా ఉంటుందో ఇక చూడాల్సిందేనని పలువురు ఆసక్తిగా చూస్తున్నారు.

# అవయవదానానికి ప్రజలు ముందుకు రావాలి

- సదాశయ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
- అవయవదాత కుటుంబాలకు సత్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అవయవదానానికి ప్రజలందరూ ముందుకు రావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో సదాశయ ఫౌండేషన్ సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీరదానం చేసిన 108 మంది అయయవ దాతల కుటుంబ సభ్యులను సత్కరించారు. జిల్లాలో నేత్ర, అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న అవగాహన కార్యక్ర మాలు అందరికీ స్ఫూర్తిని కలిగిస్తు న్నాయని ఎమ్మెల్యే కొనియాడారు. దేశంలో అవయవాల కోసం ఎదురు చూస్తున్నవారు చాలా మంది ఉన్నారని, మరణించిన వ్యక్తి అవయవదానం చేస్తే 8 నుంచి 9 మంది



ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.శ్రావన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి మాట్లా డుతూ నేత్ర, అవయవ, శరీర దానం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అవయవ దాతలకు నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాస్, అరబిందో స్కూల్ అధినేత ఆర్‌వి. రమణా రావు, జీవం రాజు, మంచల వర ప్రసాద్, సంపత్ రావు తదితరులున్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, దళిత బంధు పథకం ఇవ్వకుంటే పెమ్మెల్యేకు గుణపాఠం తప్పదు

- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెళ్ల మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ఇవ్వకుంటే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెళ్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కన్నం చంద్రమౌళి అధ్యక్షతన పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. దళిత జర్నలిస్టుల సమస్యలపై భవిష్యత్‌లో పోరాటాలుచేయాలని తీర్మాణిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని, దళిత జర్నలిస్టులకు కూడా దళిత బంధు పథకం వర్తింపజేయాలని డిమాండ్‌చేశారు. అందులో భాగంగా ఇప్పటికే పలు మార్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జకు విన్నవించామని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి, దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ఇవ్వనున్నట్లుగా హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో కూడా ఎమ్మెల్యేలు ఇస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజక వర్గంలో జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తమ నియోజక వర్గంలోని దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ప్రొసిడింగ్లు ఇచ్చారని తెలిపారు. కానీ పెద్దపల్లి నియోజక వర్గంలో మాత్రం స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ఇవ్వడం లేదని, దళిత జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే మూడు సార్లు కలిసి వినతి అందజేసినట్లు తెలిపారు. ఇదే విషయంపై జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కొప్పుల ఈశ్వర్ ద్వారా కూడా ఎమ్మెల్యేకు చెప్పి ంచినప్పటికీ



మంత్రి చెప్పిన మాటకు కూడా విలువ ఇవ్వడం లేదని, దళిత జర్నలిస్టుల పట్ల తీవ్రమైన చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తమ మనస్సును మార్చుకొని దళిత జర్నలిస్టుల పట్ల ఉన్నచిన్నచూపును మానుకొని దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు దళిత జర్నలిస్టులను ఐక్యం చేసి, వార్తలురాస్తూ ఎమ్మెల్యేకు తగిన గుణ పాఠంచెబుతామని, ఎన్నికల్లో ఓడించుడు ఖాయమని హెచ్చరించారు. సమావేశంలోరాష్ట్ర సహాయ కార్యదర్శి మలుగూరి కమల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, జిల్లా నాయకులు కస్తూరి అంజి, రాజకుమార్, తాళ్లపల్లి రాజేంద్ర కుమార్, వంశీ, సంకే రాజు తదితరులున్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ గ్యారెంటీ సభ

- గ్యారెంటీలపై వివరించిన కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్
- రామగుండం అభ్యర్థిగా మక్కాన్‌సింగ్‌కు అవకాశం కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ గ్యారెంటీ సభను మంగళవారం నిర్వహిం చారు. కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే వంట గ్యాస్, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు, కౌలురైతులకు, సాగురైతులకు పంటకు 15వేల రూపాయల భరోసా, రైతు కూలీలకు కూలి బంధు కింద 12వేల నగదు ప్రోత్సా హం, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం, 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు మాఫీ తదితర సంక్షేమ పథకాలను అమలు పరచడం జరుగుతుందని అన్నారు. రామగుండం ప్రజల కష్ట సుఖాల్లో అనునిత్యం ఉంటున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఈ సారి రామగుం డం ప్రజలు ఆశీర్వదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, మహి ళా కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, భారీ సంఖ్యలో డివిజన్ మహిళలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ముత్తారం మండల బిజెపి కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల బిజెపి కార్యాలయంలో మంగళవారం మండల కమిటీని ఎన్నుకున్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్, మండల బిజెపి అధ్యక్షులు పెయ్యల కుమార్, మండల ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు మూగ మల్లేష్ సమక్షంలో కమిటీ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా మారం శ్రీనివాస్ రెడ్డి, బొద్దుసారయ్య, ఈసంపల్లి శ్రీనివాస్, కత్తూరి నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అమ్ము శ్రీనివాస్, చొప్పరి సమ్మయ్య, కార్యదర్శులుగా దాసరి ప్రశాంత్, బుదారపు సంతోష్, సైండ్ల కుమార్, పిట్టల రాయమల్లు, మడపోజు వెంకట్రాజం, కోశాధికారిగా షేర్ సంపత్, సభ్యులుగా ఎర్ర నరేష్, కసియోజుల మల్లయ్య, అలువోజు మహేందర్, కిసాన్ మోర్చ అధ్యక్షులుగా దేవనూరి కొమురయ్య, ఎస్సీ మోర్చ అధ్యక్షులుగా మినుగు చక్రి, గిరిజన మోర్చ అధ్యక్షులు పెద్ది లక్ష్మీరాజ్యంలను ఎన్నుకున్నారు. దేశంలో ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు వైఫల్యాలను ఎండగడుతూ మంథని నియోజక వర్గంలో ఈ సారి బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తహశీల్దార్‌ను కలిసిన ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం తహశీల్దార్ బండి రాజేశ్వరిని తహశీల్దార్ కార్యాలయంలో అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీలు మంగళవారం కలిశారు. గ్రామ రేషన్ డీలర్ ఎల్లయ్యను గత కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేయగా, ఆ స్థానంలో గ్రామంలోని మరో రేషన్ డీలర్ ద్వారా రేషన్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, రేషన్ డీలర్‌ను నియమించాలని గతంలో కోరడం జరిగిందని, దీనిపై ఇంకా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. దీనికి స్పందించిన తహశీల్దార్ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు కమీషనర్‌కు లేఖరాయడం జరిగిందని, త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని వారికి హామీ ఇచ్చారు.

## క్రీడా రంగంలో మంచి భవిష్యత్

- 18వ వార్డు కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



క్రీడా రంగంలోనూ మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రతిభ గల క్రీడాకారులు విద్యతోపాటు క్రీడా రంగంపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ 18వ వార్డు కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ఇండియా మిషన్ హైస్కూల్‌లో జరిగిన మండల స్థాయి ఆటల పోటీలకు మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కబడ్డీ పోటీలను కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్ టాస్ వేసి ప్రారంభించారు. అలాగే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రతిభ గల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ పెద్దపల్లికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**- నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యేగా ఓడిపోయినా చొప్పదండి నియోజకవర్గం సమస్యలపై పోరాటం చేస్తున్నానని టిపిసిసి అధికార ప్రతినిధి చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండల కేంద్రంలో దాదాపు 500 మంది గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకుడు పడాల రాజన్న ఆద్వర్యంలో మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఎమ్మెల్యే అబద్దపు మాటలు మాట్లాడు తున్నారని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో 1800 కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించే దమ్ముందా అని సవాలు విసిరారు 2014, 2018 లో రెండు సార్లు చొప్పదండిలో పోటీచేసి ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదల కుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ



అద్యక్షులు పురమల్ల మనోహర్, పడాల రాజన్న, కడారి మల్లేశం, బుర్గు గంగన్న, తాళ్ల శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వీరేశం, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, నాగేందర్, మల్లేశం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాపై హత్యాయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

జమ్మికుంట, ప్రభాత వార్త:



తనపై ఉద్దేశ్యపూర్వకంగా కక్ష్యకట్టి తనను హత్య చేసేందుకు రామస్వామి అనే వ్యక్తి అతని అనుచరులతో హత్య చేయించేందుకు ప్రయత్నించారని, తృటిలో ప్రాణాప్రాయం నుంచి తప్పించుకున్నానని అంతే కాకుండా మిడ్డిదొడ్డి సదానందం అనే వ్యక్తితో చేతులు కలిపి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న ఇంటిని సైతం కూల్చడంలో ఆయన కీలకపాత్ర పోషించాడని, అతని నుండి తనకు ప్రాణహాని ఉందని, తక్షణమే అతనిపై తగు చర్యలు తీసుకోవాలంటూ జమ్మికుంట పట్టణానికి చెందిన బొడికెల సమ్మయ్య విలేకరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ తనకు మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన పంజాల చేరాలు, పబ్బు భవాని, పంజాల లక్ష్మితో ఆర్థిక లావాదేవిల్లో విభేదాలు తలెత్తాయని దీంతో వారు రామస్వామి అనే వ్యక్తిని ఆశ్రయించినట్లు ఆరోపించారు. దీంతో రామస్వామి తనను ఏ విధంగానైనా హత్య చేసేందుకు అతని అనుచరులతో కలిసి రెక్కి నిర్వహించి గత సంవత్సరం ఫిబ్రవరి 25న హత్యాయత్నానికి ప్రయత్నించగా తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. నాపై చేస్తున్న హత్యాయత్నంపై జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, చక్రి, వంశీ, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని వినతి

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికులకు బయోమెట్రిక్ రద్దుచేసి పాత పద్దతిలో కార్మికులకు లేబర్ కార్డు, వెల్ఫేర్ బోర్డు ఇన్సూరెన్స్, మెటర్నటి బెనిఫిట్స్, మ్యారేజ్ గిఫ్ట్, నచురల్ డెత్‌లను వర్తింపచేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు మంగళవారం కాగజ్‌నగర్‌లోని ఏఎల్ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ అబ్దుల్ కాలిక్‌ఉ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులు అందకుండా, కొత్త కార్డులను చేసుకోవడానికి అవకాశం లేకుండా బయోమెట్రిక్ విధానంతో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బయోమెట్రిక్ విధానంతో భవన నిర్మాణ కార్మికులు మీసేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుని లేబర్ డిపార్ట్‌మెంట్ కమీషన్ పాత పద్దతిలోనే కార్మికులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు బుచ్చన్న, శ్యామ్‌రావు, ధర్మ, మోతె లక్ష్మి, సధు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి**

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

క్రీడా సామాగ్రిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగె నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి రమాదేవితో కలిసి క్రికెట్, వాలీబాల్ టీషర్టులతో కూడిన కిట్లను అపంపిణి చేశారు. ఈ సందర్బంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి పంపిణి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు చదువుతో పాటు శారీక ఆరోగ్యం కొరకు క్రీడలు ఎంతో ముఖ్యమని, గ్రామీణ ప్రాంత యువత క్రీడా సామాగ్రిని పంపిణి చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పొందాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఈ క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. అంతకు ముందు కాగజ్ణగర్ ఆర్‌డిఓ జాడి రాజేశ్వర్ గుండెపోటుతో మరణించినందుకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్దాంజలి ఘటించారు.

# నేటి కేటీఆర్ నిర్మల్ పర్యటన మాస్టర్‌ప్లాన్ అమలుపర్చడానికేనా

**- కేటీఆర్ పర్యటనతో అంగన్‌వాడీ, ఆశా కార్యర్తల ఆశలు ఫలించేనా**

**- నిన్న జరిగిన నిర్మల్ సభలో కేసీఆర్‌పై విరుచుకుప్ప ముదిరాజ్‌లు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా మాస్టర్‌ప్లాన్ అమలుపై ధర్నాలు, రాస్తారోకోలు జరిగినా, నిలువెత్తున అభ్యంతరాలు వచ్చినా దానిని నిలిపివేసినట్లే చేసి, మళ్లీ మాస్టర్‌ప్లాన్ రూపొందించడాని కోసం జీవోజారీ చేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాస్టర్‌ప్లాన్‌పై తీవ్రమైన వ్యతిరేకత రాగానే అధికారులు వాటిని నిలుపుదల చేశారు. మళ్లీ తెరపైకి రానున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బుధవారం రోజు ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నిర్మల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న దృష్ట్యా మాస్టర్‌ప్లాన్ రూపొందించడానికేనా అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. కామారెడ్డి, జగిత్యాల జిల్లా మున్సిపాలిటీ పరిధిలో సైతం మాస్టర్‌ప్లాన్‌పై అభ్యంతరాలు వస్తే పూర్తిగా నిలిపివేశారని, కాని నిర్మల్ జిల్లా కేంద్రంలో మాత్రం నిలుపుదల చేసినట్లే చేసి, ఎవరికి ఊసంత అనుమానం రాకుండా మళ్లీ తెరపైకి తేనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. పురపాలక శాఖ మంత్రిగా ఉన్నా కూడా నిర్మల్ మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు ఎంతో జరిగినా కూడా బయటకి పొక్కకుండా లోలోపలనే అణచివేశారని, లక్షల రూపాయలు చేతులు మారినా కూడా, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా అందరి నోర్లు మూసివేశారని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. నిర్మల్ నడిబొడ్డున ఉన్న ధర్మసాగర్ చెరువులో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని, కేటీఆర్ ధర్మసాగర్ చెరువును పరిశీలించాలని, వేసిన చెరువుకట్టపైనే మళ్లీ రూపురేఖలు దిద్దారని, కొత్తగా చెరువుకట్ట మళ్లీ వేసిందేమీ లేదని బుధవారం రోజు డీసీసీ అధ్యక్షులు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు గత కొన్ని రోజులు తమ సమస్యలు పరిష్కరించాలని ధార్నాలు, రాస్తారోకోలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం శోచనీయమని వారు పేర్కొంటున్నారు. కేటీఆర్ పర్యటనతోనైనా వారి సమస్యలు పరిష్కారమవుతాయా అని వేచిచూస్తున్నారు. అలాగే సోమవారం రోజు జరిగిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభలో ముదిరాజ్‌లను సీఎం కేసీఆర్ నిలువునా మోసం చేశాడని ముదిరాజ్ రాష్ట్ర, జిల్లా నాయకులు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తమను మోసం చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# చొప్పదండి వార్త

## ఆంధ్రాలో జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలన

**- తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జీ జంగం అంజయ్య**

చొప్పదండి ప్రభాతవార్త:




ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజా, చట్ట వ్యతిరేక విదానాలను అవలంబిస్తున్నారని తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ జంగం అంజయ్య ఆరోపించారు. జంగం అంజయ్య ఆద్వర్యంలో చొప్పదండి పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి అంబెడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే ప్రజలు గాని, నాయకులుగాని సహించేది లేదని హెచ్చరించారు. చంద్రబాబునాయుడుని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ అద్యక్షులు పంచ శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ ఆవునూరి దయాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోర భద్రేశం, కరీంనగర్ పార్లమెంట్ ఎస్‌సిసెల్ అద్యక్షులు బొలుమాల సదానందం, వివిధ మండలాల అద్యక్షులు రామడుగు అమిరిశెట్టి సుధాకర్, కొడిమ్యాల గుర్రం నర్సాగౌడ్, గంగాధర రాజేశం గౌడ్, చొప్పదండి శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య, వెంకటేష్, వేణు, గజ్జెల కరుణాచారి, జలేందర్, నెల్లి కనుకయ్య, కాంతయ్య, పలువురు పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## బిఎస్పీ అభ్యర్థిగా కొంకటి శేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



బహుజన సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా కొంకటి శేఖర్‌ను బిఎస్పీ పార్టీ అదిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయన పేరును ఖరారు చేస్తూ బిఎస్‌పి రాష్ట్ర అద్యక్షులు డా. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బిఎస్‌పి రాజ్యసభ సభ్యులు రామ్‌జి గౌతమ్ పార్టీ కార్యాలయంలో కొంకటి శేఖర్ పేరును ప్రకటించారు. కొంకటి శేఖర్ విద్యార్థి ఉద్యమంలో క్రీయశీలకంగా పనిచేసి ఎన్నోసార్లు జైలుకువెళ్లారు. ఆయన నాటి ఉద్యమ పరిస్థితులను గమనించి బిఎస్పీ అదిష్టానం చొప్పదండి బిఎస్పీ అభ్యర్థిగా ప్రకటించారు.

## వయోవృద్దుల జీవితం మనకు ఆదర్శనీయం

నస్పూర్, ప్రభాతవార్త

వయోవృద్దుల జీవితం మనకు ఆదర్శనీయమని, వారు జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొన్న అనుబవంతో మనం బావుండాలనే ఉద్దేశ్యంతో సన్మార్గాన్ని సూచిస్తారని జిల్లా అదనపు పాలనాధికారి(స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ వయోవృద్దుల సంక్షేమమం కోసం ప్రభుత్వం 14567 హెల్ప్ లైన్ అందుబాటులోకి తీసుకువచినచందని, నిర్వహణ చట్టం-2007 ప్రాకరం నిరాదరణకు గురై తల్లిదండ్రులు ఆర్.డి.ఓ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వయోవృద్దుల సంక్షేమం కోసం ప్రభుత్వం వృద్దాశ్రమాల నిర్మాణినికి కృషి చేస్తుందని తెలిపారు. వయోవృద్దులు వివక్షకు గురైతే 14567లో ఫిర్యాదు చేయవచ్చని తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తి ఇచ్చి వారి పోషణ చూడని పక్షంలో తిరిగి తమ పేరిట మార్చే అధికారం ట్రిబ్యునల్‌కు చట్టం కల్పిస్తుందని, వయోవృద్దులు తమ ఓటు హకునఉను ఇంటి వద్ద నుంచి వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై గిరి పుత్రుల్లో ఆనందం

## -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్

దేవరకొండ,అక్టోబర్ 03, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం వనదేవతల నిలయమైన ములుగు జిల్లాలో గిరి పుత్రుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ చదువుల కేంద్రం ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెఎలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని, ఇచ్చిన హామీని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల కలను నెరవేర్చిందని సంతోషం వ్యక్తం చేశారు. పాలమూరు వేదికగా ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి సమ్మక్క సారలమ్మ పేరు పెడతామని నరేంద్ర మోడీ ప్రకటించాలని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు అయితే అభివృద్ధితో పాటు విద్యావకాశాలు మెరుగుపడతాయని



అన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గోపీచంద్ కోరారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గిరిజనులు ఉన్నత స్థాయికి ఎదగాలనే గొప్ప సంకల్పం ఉన్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం అని కొనియాడారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన

## కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌కు మద్దతునిస్తూ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేసి మాట్లాడారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో తన స్వంత ఖర్చులతో నిర్మించనున్న చిన్న మేడి వారి ఎల్లమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం హైస్కూల్‌కు నూతన ప్రహరి గోడ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కుమ్మరి కులస్తులు 50 కుటుంబాల వారు ఆయన సమక్షంలో స్థానిక ససర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అన్ని వర్గాల అభివృద్ధికి కేసీఆర్ కట్టుబడి ఉంటారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డుపల్లి నాగమణి, మంగమ్మ, సావిత్రి, లింగయ్య, హుసేన్ తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్,పిఏసిఎస్ డైరెక్టర్ నారాయణ రెడ్డి,గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల నిరసన

నడిగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



ప్రభుత్వం కేవలం 5 శాతం ఐఆర్ ప్రకటనను నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కత్వీరాల మోడల్ స్కూల్‌లో భోజన విరామసమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలి పారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా మధ్యంతర భృతిని ప్రకటించడాన్ని నాయకులు విమర్శించారు. ఐఆర్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి కుమార్, మండల కమిటీ సభ్యులుమోతీలాల్, బాబు, శ్రీధర్, సత్య నారాయణ, రవీందర్,వెంకట్‌రెడ్డి, రామదాసు, అక్షపతి,పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కనుల పండుగగా నిర్వహించారు. దాతలు ఓరుగంటి వెంకటనరసయ్య, నాగమ్మల జ్ఞాపకార్థం వెంకట బ్రహ్మం, అనురాధ, రాము, మధవి, నవీన్ కుమార్, అనిత, రాణి, వందనపు కృష్ణవేణి జ్ఞాపకార్థం చంద్రమోహన్, వంగవీటి వెంకటనారాయణ, రాజ్యలక్ష్మిలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నాదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, నెల వారి దాతలు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రఫీ ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి ప్రభాతవార్త:



ఈనెల 6,7,8 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను అనంతగిరి మండలంలో జిల్లా కమిటీ సలహా దారుడు ధరావత్ హుసేన్ నాయక్, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హర్ష బాలు, మాట్లాడుతూ పెరుగుతున్న టెక్నలాజి, నీ ఫోటో గ్రాఫర్ తట్టుకొని అదికమించలంటే మారుతున్న కాలంతో పాటు ప్రతి ఒక్క ఫోటో గ్రాఫర్ దగ్గర కొత్త కొత్త పరికరాలు ఉండాలన్నారు. హైదరాబాదులో జరగబోయే ఎగ్జిబిషన్లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలు, మెటీరియల్స్ తక్కువ ధరలకే కంపెనీలు అందుబాటులోకి తీసుకువస్తున్నారనీ ప్రతి ఒక్క ఫోటో గ్రాఫర్ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి ఉపేందర్, భానోతు శంకర్, వెంకటసాయి, లింగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, అక్టోబర్ 3 పభాతవార్త

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను సత్వరం పరిష్కారం చేయాలని భారత లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు సంపత్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 13.50 లక్షల మంది ఏజెంట్ల సంక్షేమం, హక్కుల కోసం బిఎంఎస్ గిరీష్ చంద్రా ఆర్యా, హిరణ్మయి పాండ్యాల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరామని ఆయన తెలిపారు. ఏజెంట్ల గ్రాట్యూటి రూ.5 లక్షలకు పెంచాలని, టర్మినేట్ అయిన ఏజెంట్లను పునరుద్ధరించాలని తదితడ డిమాండ్లను మంత్రికి విన్నవించామన్నారు. ఈ నెల 3,4 తేదీల్లో రెండు రోజుల పాటు హోటల్ సెంట్రల్ పార్కులో సమారోప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయనతోపాటు ఎల్ఐసి ఏజెంట్లు బత్తుల ప్రభాకర్, గజవెల్లి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# అశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18వేలు ఇవ్వాలి: చినపాక లక్ష్మీనారాయణ

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:



అశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి ఫిక్స్ వేతనం 18వేలు నిర్ణయిచాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అశావర్కర్లు హాలియాలో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో అరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీములలో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురవుతున్న అశావర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పిచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, పీఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, అశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, అనూష, సలీమా, రోహిణి, సైదమ్మ, వెంకటమ్మ, సత్యమ్మ, ధనమ్మ, పద్మ, నయోమి, మంగ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైద్రాబాద్ వెళ్ళిన మున్సిపల్ కార్మికులు

చిట్యాల, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మంగళవారం ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న చిట్యాల మున్సి పల్ కార్మికుల వాహనాన్ని సిఐటియు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అసెంబ్లీలో, పార్లమెంట్‌లో, రాజ్యసభలో శాసనమండలిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమకు వేతనాలు సరిపోవట్లలేదని లక్షల రూపాయలు పెంచుకున్నారని పేదలు దళితులు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు పేద ఓసిలను సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఉద్యమంలో ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఛలో హైద్రాబాద్‌కు బయలుదేరిన వారిలో యూనియన్ కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాలలక్ష్మయ్య, బాకీ అండాలు, ముత్తయ్య, మనమ్మ, మేడి శోభ, లావణ్య, జ్యోతి, సైదులు,ఉన్నారు.

# పెంచిన వేతనాలను అరియర్స్‌తో సహా చెల్లించాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాలను అరియర్స్ తో సహా చెల్లించాలని , వారికి కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మరియు నాయకులు భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఆవరణలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతుగా వారు పాల్గొని మాట్లాడారు.టోకెన్ సమ్మె చేపిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి , విద్యాశాఖ కార్యదర్శి స్వయంగా సమస్యలను పరిష్కరిస్తామని పత్రికాముఖంగా మాట ఇచ్చి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపట్ల అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే ఖాతాలలో జమ చేయాలని, అరియర్స్ తో సహా పెంచిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యునియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు కార్యదర్శి పాటి కృష్ణమ్మ, అరుణ జ్యోతి, పద్మ, రమణ, అండాలు , లక్ష్మమ్మ, జుబేద తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 4లోపు అభ్యంతరాలను సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్‌జిటి తత్సమాన క్యాడర్ ఉపాధ్యాయులకు అక్టోబర్ 4న స్పౌజ్ పాయింట్ కలపడం లేదా తొలగించడం జరుగుతుందని, డీఎస్సీల వారీగా ర్యాంక్‌లు హెచ్‌ఆర్ఎంఎస్ వెబ్‌సైట్‌లో సరి చేసేందుకు అభ్యంతరాలు ఉంటే సర్వీస్ బుక్, తగిన ఆధారాలతో అక్టోబర్ 4న ఉదయం 11గంటలోపు డిఈవో కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. స్పౌజ్ పాయింట్స్‌కు సంబంధించి తుది జాబితా అక్టోబర్ 5న ప్రకటించబడుతుందని, అక్టోబర్ 6, 7 తేదీలలో వెబ్ ఆప్షన్స్ ఇవ్వాల్సి ఉంటుందని, అక్టోబర్ 8న ఎడిట్ ఆప్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆదేశాలను విస్మరించి, ఇష్టానుసారంగా ఆప్షన్స్ ఇస్తే స్పౌజ్ ప్రాధాన్యత పాయింట్లు తొలగించడంతోపాటు సిసిఎ రూల్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కార్యకర్తలే మా బలం,బలగం

వేములవాడ, ప్రభాతవార్త.



కార్యకర్తలే మా బలం... బలగమని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షుడు పుల్కం రాజు అధ్యక్షతన పార్టీ పట్టణ ముఖ్య నాయకుల, కార్యకర్తల, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు లేకుంటే నాయకులు లేరని అన్నారు. మల్కపేట బిడ్డగా వేములవాడ అడ్డాగా మీ ముందుకు వస్తున్నానని, ఓట్ల కోసం అబద్ధాలు చెప్పేది లేదని, ప్రజలను మభ్య పెట్టేది లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి చేసేందుకే మీ ముందుకు వస్తున్నానని, వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, చూపించే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, జడ్పి మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు, రైతు బంధు సమితి పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జడల లక్ష్మి శ్రీనివాస్, జోగిని శంకర్, సిరిగిరి చందు, బింగి మహేష్, గుడూరి లక్ష్మి మధు, గోలి మహేష్, నాయకులు గజనంద రావు, పొలాస నరేందర్, కట్కూరి శ్రీనివాస్, నరాల దేవేందర్, కందుల క్రాంతి తదితరులున్నారు.

# అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 3 ప్రభాతవార్త



అంగన్‌వాడీ టీచర్లు, అయాలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 23వ రోజుకు చేరింది.సమ్మెలో పాల్గొని ధర్నాలో హాజరవుతున్న అగన్‌వాడీ టీచర్లకు,అయాలకు సమ్మె సాగేంత వరకు బిఎల్అర్ బ్రదర్స్ అధ్వర్యంలో బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) వారందరికి ప్రతి రోజు మద్యాహ్న భోజనం సౌకర్యం కల్పిస్తున్న విషయం విధితమే. మంగళవారం ధర్నా శిబిరం వద్ద కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం అధ్యక్షులు బెజ్జం సాయి, సిద్దునాయక్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్ నాగలక్ష్మి, మస్తాన్, అబ్దుల్లా, విష్ణు, పల్లీ, శరత్, శ్రీనివాస్‌రెడ్డి, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పొలాలకు విద్యుత్ ఇచ్చి అదుకోవాలి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

24గంటల కరెంట్ ఇచ్చి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం అధ్వర్యంలో మంగళవారం విద్యు త్ డిఈ కార్యాలయం ఎదు ట ధర్నా నిర్వహించారు. సు మారు గంటపాటు ధర్నా నిర్వ హించి డిఈ వెంకటేశ్వర్లుకు వినతిప త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ సాగర్‌అయకట్టు ప్రాంతంలో ముఖ్యంగా మిర్యాలగూడ ప్రాంతంలో వేసుకున్నటువంటి మెట్ట, వరి పొలాలు మొత్తం నీళ్ల అందక కరెంట్ సప్లయ్ సరిగా లేక ఎండిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, వినోద్‌నాయక్, ఎర్రానాయక్, సీతారాములు, సైదమ్మ, పాపానాఆయక్, రమేష్, గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్‌లో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కళ్ల శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నిడమనూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం రాత్రి నిడమనూరు మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయకుండా 14 సంవత్సరాలు ముఖ్యమం త్రిగా పనిచేసి 14 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా నిజాయితీగా నిబద్ధతతో తెలుగు రాష్ట్రాల ప్రగతికి, అభ్యున్నతికి తోడ ్పడుతూ ఐటి పరిశ్రమను తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసూ_ తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం ఆదాయం హై ద్రాబాద్ నుండి సమకూరుటకు సైబరాబాద్ అనే ఒక నగరాన్ని సృష్టించి ఐటి పరిశ్రమ ద్వారా ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడికే దకు ్కతుందన్నారు. జగన్ ప్రభుత్వం చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మువ్వా అరుణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మంద తిరుపతయ్య, రాబిళ్ల భాస్కర్, అఖిలపక్ష నాయకులు కట్ట నర్సింహారావు, బొల్లం బాలయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, కోమటి వెంకన్న, గల్లా వెంకటేశ్వర్లు, గల్లా చంద్రశేఖర్, మల్లేని సుబ్బారావు, రాయపాటి పేరయ్య, నల్ల మోతు హనుమంతరావు, కట్ట పద్మ, రజిత, సునీత, ఓంకార ం, జ్యోతి, మలినేని సౌభాగ్యం, రమణ, వంకాయలపాటి రామారావు, మేక సత్తిబాబు, నేమా నరసింహమూర్తి, జంపాల అప్పయ్య, నామాల శ్రీనివాసులు, అనిల్, సుధాకర్, నామాల వేణుగోపాల్, నామాల నరసింహమూర్తి, నమోదు వెంకటేశ్వర్లు, హరిబండి నాగేశ్వరరావు, నల్లమోతు చంద్ర, ఉన్నం శ్రీధర్, పేలపూడి ప్రణయ్ పాల్గొన్నారు.




# జంగ సంపత్ ప్యానల్ విజయ బహుటా

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జిల్లా కేంద్రంలోని రైల్వే హమాలీ సహకార సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇరవై నాలుగు మంది అభ్యర్థులు పోటీ చేశారు. అభ్యర్థులకు అత్యధికంగా పడిన ఓట్ల ఆధారంగా ఏడుగురిని విజేతలుగా సంబంధిత ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. పోటీ చేసిన అభ్యర్థుల్లో జంగా సంపత్‌కు 120, కొంతం శ్రీనివాస్ రెడ్డికి 100, దాగెటి రవికి 94, దాగెటి శ్రీనివాస్‌కు 93, అలాగే చిట్టవేన మోహన్‌కు 45, చిట్టవేని శ్రీశైలంకు 45, పాలేటి వెంకటేష్‌కు 72 ఓట్లతో విజేతలుగా నిలిచారు. గెలిచిన అభ్యర్థులకు తోటి హమాలీ కార్మికులు అభినందనలు తెలిపారు.

# అధికార బిఆర్ఎస్ అవినీతికి విసిగిపోయి యువకులు కాంగ్రెస్‌లో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అధికార బిఆర్ఎస్ అవినీతికి విసిగిపోయి యువకులు భారీగా కాంగ్రెస్‌లో చేరినట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. స్థానిక 6వ డివిజన్ పవర్ హౌస్ కాలనీకి చెందిన పెద్దలు, యువకులు నియోజక వర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నసీముద్దీన్, ఉప్పరిపల్లి అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సహక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువాల కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండంలో ఈ సారి కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహాంకాళి స్వామి, పెండ్యాల మహేష్, కౌటం సతీష్, శివ, గాదె సుధాకర్, జోయతి, కంకాల రాజు, విజయ్, ఖదీర్, శంకర్, ప్రవీణ్, ఇమ్రాన్, ప్రసాద్ తదితరులటున్నారు.

# ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 6, 7, 8 తేదీలలో కెబిఆర్ కన్వెన్షన్ హాల్ ఎల్బినగర్ హైదరాబాద్ ల ో తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతీ సంవత్సరం చేపడుతున్న ఫొటో గ్రఫీ ట్రేడ్ ఎక్స్ పోస్టర్‌ను రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్‌డాక్టర్ బంగి అనిల్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరం మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్ తదితరులున్నారు.

# ప్రజల్లో చైతన్యం వస్తనే భవిష్యత్తు తరాలు బాగుపడుతాయి

## అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్‌తో సాధ్యం

మంథని - ప్రభాతవార్త



ప్రజల్లో చైతన్యం వస్తనే భవిష్యత్తు తరాలు బాగుపడుతాయని అదేవిధంగా గ్రామాలు పట్టణాల్లో అభివృద్ధి కేవలం బిఆర్ఎస్‌తో నే సాద్యమవుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన మంథని పట్టణంలోని గంగాపురి, కూచ్‌రాజ్‌పల్లి, లక్కేపూర్, పుట్టపాక గ్రామాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామాల్లో ప్రజలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదవర్గాల వారు రాజకీయంగా ఎదుగుతే వారిని ఆణగదొక్కేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలుచేస్తున్నారని తమపైన అసత్య ఆరోపణలతో ప్రజలకు దూరం చేయాలనే చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజాసమస్యలు పట్టించుకోవటంలో పూర్తిగా విఫలమైయ్యాడని అభివృద్ధి చేసిన వారికి ప్రజలు అవకాశం కలి ్పంచాలన్నారు. తనకు సంబందం లేని విషయాలను తనకు అంటగట్టి తనపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అంబేడ్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలి ్సందేఅన్నారు. ప్రాజెక్టులో భూములుకొల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఓసిపి విస్తరలో భాగంగా భూములు కొల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, లక్కేపూర్ సర్పంచ్ మిట్ట సత్యనారాయణ తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహాకమిటీ సభ్యునిగా కాచే

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహాకమిటీ సభ్యులుగా మంథనికి చెందిన న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రైతునాయకుడు శశిభూషణ్‌కాచే నియమితులైనారు. ఈమేరకు మంగళవారం ఆయనకు కమీషన్ చైర్మన్ తనీ ్నరు రంగారావు పునర్‌నియామాకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 13మంది వివిధ రంగాలకు చెందిన వారితో కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ రాజపత్రం విడుదల చేశారు. ఈ కమిటీ 3 సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ విషయంపైన కమీషన్ కార్యదర్శిద్వార లేఖ అందించారు. కాగా తనను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహాకమిటీ సభ్యునిగా నియమించిన కమీషన్ చైర్మన్ తనీ ్నరు రంగారావుకు ఆన కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

## - బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో విసిగి పోయారని వారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పును కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పార్టీ కార్యలయంలో భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలానికి చెందిన పలువరు మాజీ సర్పంచ్‌లు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరారు. ఈ సందర్బంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో మహిళలకు సముచిత స్థానం ఉంటుందని చారిత్రక నిర్ణయం ద్వార బిజెపి దేశంలోని చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ 33 శాతం అమలు చేసేవిధంగా చట్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, మల్హర్ మండల అధ్యక్షుడు ముడుతన పల్లి ప్రబాకర్, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, నాయకులు గంగాధరి సమ్మయ్య, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బూడిద తిరుపతి, పులిగంటి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మంథని - ప్రభాతవార్త



ముఖ్యమం త్రి సహయనిధి ద్వార మంజూరైన చెక్కును ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబి ్దదారులకు అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో జరిగిన కార్యక్రమంలో వారు లబ్దిదారిని చెక్కు అందించారు. మండలంలోని అక్కెపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణికి రూ. 12వేలు, విలోచవరం గ్రామానికి చెందిన సమ్మక్కకు రూ.11,500చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, నాయకులు ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఊదరి శంకర్, మంథని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన వారిని శిక్షించాలి

మల్యాల, ప్రభాత వార్త:

సిరిసిల్ల రాజన్న జిల్లా కోనరావు పేట మండలం మర్రిమట్ల గ్రామంలో గుర్తు తెలియని దుండగులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మల్యాల మండలం అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేస్తూ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. వీరిలో పెద్ద కల్వల గ్రామ అధ్యక్షులు నర్ల అంజయ్య, వార్డు మెంబర్ చింతల సంతోష్, నర్ల బాపు, నర్ల శ్రీనివాస్, నర్ల కుమారస్వామి, నర్ల రవి, చింతల రవి, చింతల అజీం, మనోజ్, సారయ్యతోపాటు తదితరులున్నారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, ఎంపిటిసి రుక్కమ్మ శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ సలేంద్ర రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ శ్రీనివాస్, నర్లపోల్ రాజు, పర్స శంకర్, బయ్య కొమురయ్య, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన బొంగోని కార్తీక్ ఆత్మహత్య చేసుకోగా ఆ గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## బస్సు షెల్టర్ నిర్మాణానికి రూ. 3 లక్షల విరాళం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని మార్కండేయ గుడి ఆవరణలో ప్రజల సౌకర్యం కోసం నూతన బస్ షెల్టర్ కు మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ నిర్మాణం ఏర్పాటు చేయగా ఇందుకు స్పందించిన స్థానిక యువకుడు దొంతర వేణి శేఖర్ మంగళవారం గ్రామప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న బస్ షెల్టర్ కు తన వంతు సహాయంగా రూ. 3 లక్షల విరాళాలని అందజేశారు. ఈ మేరకు అందుకు సంబంధించిన చెక్కును సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ కి అందజేశారు. మల్యాలకు చెందిన రైతుబంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, తాటిపాముల రాజేందర్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదవర్గాలకు అండగా సిఎంఆర్ఎఫ్ పథకం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

పేదవర్గాలకు అండగా సిఎంఆర్ఎఫ్ పథకం నిలుస్తుందని మండలంలోని పెంచికల్‌పేట సర్పంచ్ కొండ వెంకటేశ్ అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామానికి చెందిన అనవేన హనుమంత్ ఆసుపత్రిలో చికిత్స పొంది జడ్పీ చైర్మన్ దా ్వర ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 24వేల చెక్కును జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు లబ్దిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కామ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బైరీ అంజయ్య, కాట హృదయకుమార్, సాగర్ల లక్ష్మణ్, కామ శ్రీను, ఇరుగురాళ్ల నారాయణ, కిట్టు కమ్మటి సాయి, రాచకొండ రమేష్, చింతల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రులు





- కేటిఆర్, కొప్పుల ఈశ్వర్,హోంమంత్రి మహమ్మద్ అలీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో 4.5 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంమంత్రి మహమ్మద్ అలీ,ఐటీ పురపాలక శాఖమంత్రి కెటిఆర్,సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ ఎల్.రమణ, భానుప్రసాద్‌రావులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎంపి వెంకటేష్‌నేత, ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్, బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,ఎస్పీ భాస్కర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా ఆర్‌బిఎస్ చైర్మన్ చీటి వెంకట్‌రావు,మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లిలో 3,722 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన మంత్రులు





- కేటిఆర్, కొప్పుల ఈశ్వర్, హోంమంత్రి మహమ్మద్ అలీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం నూకపల్లి అర్బన్ హౌస్ కాలనీలో 280 కోట్లతో నిర్మించిన 3722 డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంమంత్రి మహమ్మద్ అలీ,ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్,సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,భానుప్రసాద్‌రావు గార్లతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎంపి వెంకటేష్‌నేత, ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు,సుంకె రవిశంకర్, బాల్క సుమన్,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,ఎస్పీ భాస్కర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా ఆర్‌బిఎస్ చైర్మన్ చీటి వెంకట్‌రావు,మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0 ప్రారంభం

- ప్రారంభించిన సింగరేణి ఆర్జీ I జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెన్ 3.0ను మంగళవారం జిఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 02 నుంచి 31 వరకు పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, కాలనీల సుందీరకరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని, ఆర్జీ 1లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ముందు వరుసలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, టిబిజికెఎస్ ప్రతినిధి సత్యనారాయణ, సిఐటియు ప్రతినిధి సాయి రెడ్డి,



సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, జిఎం ఆఫీస్ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేతి, కులవృత్తులకు బిఆర్ఎస్ పెద్దపీట

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి,కులవృత్తులను కాపాడేందుకు గాను ఆ వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారికి ఎన్నో పథకాలను,రాయితీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో సోమవారం రాత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమానికి పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు బోర్లకుంట వెంకటేష్‌నేతతో కలిసి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలోని కోడిపుంజులపల్లి,మున్నయ్యపల్లి వాడల్లో ఎస్డీఎఫ్ 2023-24 నిధులతో ఒక్కో వాడలో రూ.5 లక్షలతో నిర్మించే యాదవ కుల సంఘం భవనాల నిర్మాణానికి,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23 కింద మంజూరైన రూ.10 లక్షల నిధుల సిమెంట్ కాంక్రీట్ రెండు రోడ్లకు,జాతీయ ఆరోగ్య మిషన్ 2022-23 కింద మంజూరైన రూ.20 లక్షల నిధుల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణమునకు శంఖుస్థాపనలు చేశారు.నాణ్యతతో కూడిన విద్యుత్,నీళ్లు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుల్లకోట గ్రామ సర్పంచ్ స్వరూపగౌడ్, తిరుపతిగౌడ్, ఎంపిటిసి సభ్యురాలు గొల్లపల్లి శ్రీజమల్లేశంగౌడ్, వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కునమల్ల లక్ష్మిలింగయ్య,కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్,జిల్లా ప్రజా పరిషత్ సభ్యురాలు బొడ్డు సుధారాణిరామస్వామి,వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ చైర్మన్ పాలకుర్తి వెంకటేష్,ఏలేటి కృష్ణారెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు బుసారపు రమేష్‌గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు జల్లెల్ల కనకయ్యయాదవ్,బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్,బిఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో బిజెపికి భారీ షాక్

- కమలాన్ని వీడి కారెక్కిన రూరల్ మండల ఎంపిపి బండ మల్లేశం యాదవ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపు బాలరాజు
- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కేటిఆర్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీలో కీలక నేతలైన వేములవాడ రూరల్ మండల ఎంపిపి బండ మల్లేశం యాదవ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గోపుల బాలరాజులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సిరిసిల్ల పర్యటనకు వచ్చిన మంత్రి కెటిఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, రూరల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఏష తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, గోలి మహేష్, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, గుడూరి మధు తదితరులున్నారు.

## నూకపల్లి డబుల్ బెడ్ రూమ్‌లో
# మల్యాల మండలానికి 500 ఇళ్ళు



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం నూకపల్లిలోని జగిత్యాలకు చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం లో మల్యాల మండలానికి 500 ఇండ్లను కేటాయించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ డబుల్ బెడ్ రూమ్‌ల సముదాయానికి ప్రారంభించిన అనంతరం మల్యాల మండలానికి ఒక వెయ్యి ఇండ్లు ఇవ్వాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తో పాటు మల్యాల జడ్‌పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ కోరిన మేరకు మంత్రి కేటిఆర్ స్పందించారు. గతంలో మండల పరిషత్ సమావేశంలో నూకపల్లిలో నిర్మిస్తున్న జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్‌లలో మల్యాల మండలానికి ఒక వెయ్యి ఇండ్లను మంజూరు చేయాలని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ ఆధ్వర్యంలో తీర్మానం కూడా చేశారు. కాగా మంత్రి కేటిఆర్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే రవి శంకర్, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ లు మంత్రి కేటిఆర్ వెళ్తున్న బస్సులో కలిసి మల్యాల మండలానికి 1000 ఇండ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, ఆయన సానూకూలంగా స్పందించి అందులో 500 ఇండ్లను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా మండలంలో వెయ్యి ఇస్తే అందరికి అవకాశం కలిగేదని పలువురు పేర్కొంటున్నారు.

# అక్టోబర్ 4న సదరం స్లాట్ బుకింగ్

- డిఆర్‌డిఓ వి.శ్రీధర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దివ్యాంగుల వైద్యా నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 4న బుధవారం ఉదయం 11.35 నిమిషాల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని డిఆర్‌డిఓ వి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు అక్టోబర్ 5నాటి, దృష్టి లోపం ఉన్న వారు ఈ నెల 12నాటి,మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఈ నెల 19నాటి, వినికిడి లోపం ఉన్న వారు ఈ నెల 26నాటి, స్లాట్ నమోదు కోసం అక్టోబర్ 4న ఉదయం 11.35 నిమిషాల నుంచి మీ సేవా కేంద్రాల్లో నమోదుచేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ తెలిపారు.